ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -167 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 9 ఏప్రిల్ 2025

# ఇక పీ 4 పరుగులు

## సుపరిపాలనకు సలహా మండలి

### ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు




**ఏపీ సర్కార్ మరో కీలక నిర్ణయం ..**

**సుపరిపాలన కోసం ప్రత్యేక సలహా మండలి ఏర్పాటు చేయాలన్న సీఎం చంద్రబాబు**

**సభ్యులుగా గేట్స్ ఫౌండేషన్, ఐఐటీ సహా వివిధ రంగాల నుంచి పది మంది నిపుణులు**

**అమరావతి, ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి :**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో మరింతగా సుపరిపాలన అందించేందుకు ప్రత్యేక సలహా మండలిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆర్టీజీఎస్‌పై సచివాలయంలో సోమవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రత్యేక సలహా మండలి ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సలహా మండలిలో గేట్స్ ఫౌండేషన్ నుంచి, మిగతాది 2లో...

## కేరళ తరహాలో అరకు అభివృద్ధి




**రెండోరోజూ కొనసాగిన పవన్ పర్యటన**

**కేరళ తరహాలో అరకు అభివృద్ధికి హామీ**

**-మోడల్ పర్యాటక కేంద్రంగా కురిడి గ్రామం**


2లో

వాలంటీర్లకు ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా వేతనాలు పెంచడంపై మొదటి క్యాబినెట్ సమావేశంలోనే చర్చించామనిడిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అయితే వాలంటీర్లకు సంబంధించి గత ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి జీవోలు ఇవ్వలేదన్నారు.

## అమల్లోకి వక్ఫ్ సవరణ చట్టం

### గెజిట్ విడుదల చేసిన కేంద్రం

వక్ఫ్ సవరణ చట్టం-2025 అమల్లోకి వచ్చింది. ఈ చట్టానికి సంబంధించిన బిల్లు ఇటీవల పార్లమెంటు ఆమోదం పొందిన విషయం తెలిసిందే. దీనిని అమల్లోకి తీసుకువస్తూ కేంద్ర ప్రభుత్వం నేడు నోటిఫికేషన్ జారీ చేసింది. పార్లమెంటు ఉభయ సభల నుంచి ఆమోదం పొందిన ఈ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. దీంతో వక్ఫ్ సవరణ బిల్లు చట్టంగా మారింది. ఈ చట్టాన్ని నేటి నుంచి అమల్లోకి తీసుకువస్తున్నట్లు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా తెలియజేసింది. మరోవైపు, ఈ వక్ఫ్ చట్టంపై కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనికి సంబంధించి మొత్తం 15 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు ఈ నెల 16న విచారణ చేపట్టనుంది. కేంద్ర ప్రభుత్వం కూడా కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. తమ అభిప్రాయాలు తెలుసుకోకుండా ఎలాంటి ఆదేశాలు జారీ చేయవద్దని సుప్రీంకోర్టును కోరింది.

### మతపరమైన విభజనతో

## సమస్యలు పక్కదారి

- పటేల్ సిద్ధాంతానికి..ఆర్ఎస్ఎస్ భావజాలం వ్యతిరేకం
- జాతీయ నేతలపై బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల కుట్రలు
- పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు
- కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం



2లో

# దిగజారిన శాంతిభద్రతలు

**రాప్తాడు నియోజకవర్గ పర్యటనలో జగన్**

**పోలీసుల యూనిఫామ్ ఊడదీసి ఉద్యోగాలు లేకుండా చేస్తామని వార్నింగ్**

**చంద్రబాబు నియంతలా వ్యవహరిస్తున్నారని మండిపాటు**



రాప్తాడు. ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి :
రాష్ట్రంలో బీహార్ తరహా పరిస్థితులు కనిపిస్తున్నాయని వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచనల ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, శాంతిభద్రతలు దిగజారాయి.. మొత్తం రెడ్‌బుక్ పరిపాలన నడుస్తోందని మండిపడ్డారు. చంద్రబాబు ఎంత భయపెట్టినా.. ప్రలోభాలు పెట్టినా ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీ గెలిచింది.. అయితే, వైసీపీ గెలిచినచోట్ల చంద్రబాబు హింసను ప్రోత్సహిస్తున్నా రని ఆరోపించారు. రాప్తాడు నియోజకవర్గం పాపిరెడ్డిపల్లికి వెళ్లిన మాజీ సీఎం వైఎస్ జగన్.. ఇటీవల హత్యకు గురైన వైసీపీ నేత కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించారు.. అసలు ఏం జరిగింది.. ఎంత మంది వచ్చారు.. ఎవరెవరిపై దాడి చేశారు.. లాంటి విషయాలపై ఆరా తీశారు.. లింగమయ్య కుటుంబాన్ని ఓదార్చారు.. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని లింగమయ్య కుటుంబానికి భరోసా ఇచ్చారు.. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సర్కార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అడుగడుగునా దౌర్జన్యాలకు పాల్పడ్డారు..మిగతాది 2లో...

## సింగపూర్‌లో అగ్నిప్రమాదం...



**స్కూలులో జరిగిన అగ్ని ప్రమాదంలో చిక్కుకున్న పవన్ చిన్న కుమారుడు మార్క్ శంకర్**

**ప్రమాదంలో బాబు చేతులు, కాళ్లకు గాయాలు**

**ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో చికిత్స**

**ప్రమాదం ఇంత తీవ్రంగా ఉందనుకోలేదు**

**అకీరా బర్త్‌డే రోజే ఇలా జరగడం విచారకరం**

**కుమారుడికి గాయాలపై పవన్ వెల్లడి**

2లో

## యూనివర్సిటీల్లో 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి :
తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పునర్నిర్మాణం వైపు ప్రజా ప్రభుత్వం బలమైన అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ట్విట్టర్ వేదికగా ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మార్గదర్శకాలు విడుదల చేసినట్టు తెలిపారు. ఈ పక్రియను 15 సంవత్సరాల పాటు- నిర్వహించకపోవడం నిజంగా షాకింగ్ అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ పాలనలో విద్య రంగం పట్ల చూపిన నిర్లక్ష్యం పేద బిడ్డల భవిష్యత్‌ను దెబ్బతీసిందని సీఎం విమర్శించారు. ఇది క్షమించలేని నేరమని ఆయన పేర్కొన్నారు.మిగతాది 2లో...



# బాంబు పేలుళ్ల ముష్కరులకు ఉరి

**దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు**

**ఎన్ఐ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు**

**-అప్పీల్‌ను తిరస్కరిస్తూ..ఉరిశిక్ష వేసిన హైకోర్టు**

హైదరాబాద్, ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి :
దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులను దోషులుగా నిర్ధారించిన హైకోర్టు.. వారు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.
మిగతాది 2లో...



**వచ్చే జూన్ నాటికి హంద్రినీవా ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి అధికారులను ఆదేశించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.**



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక










# కేరళ తరహాలో అరకు అభివృద్ధి

అరకు ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి :
 సరైన ఉత్తర్వు పత్రాలను, జీతభత్యాలను లేకుండానే వారిని గత ప్రభుత్వం నియమించింది. గౌరవ వేతనాలు విచిత్రంగా ఎక్కడ నుంచి అందించిందో కూడా తెలియని పరిస్థితి కనిపించింది. నేను ఈ విషయంపై చర్చకు తీసుకురాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పరిశీలన చేసి వాలంటీర్లకు సంబంధించి ఎలాంటి అధికారిక నియామకాలు జరగలేదని గుర్తించారు. వాలంటీర్ల ఉద్యోగాల పేరుతో గత వైసీపీ ప్రభుత్వం వారిని నిలువునా వంచించిందని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వాలంటీర్లను సేవ చేయడానికి తీసుకొని గౌరవ వేతనాల పేరుతో అనధికారిక చెల్లింపులు జరిపినట్లు- తెలుస్తోందన్నారు. పేరుకు ప్రభుత్వ ఉద్యోగాలు అని నమ్మించి, పూర్తిగా వారు ఏ కోవలోకి చెందకుండా పని చేయించుకున్నారని స్పష్టం చేశారు. అసలు జీతాలు ఎక్కడ నుంచి వచ్చాయో వాలంటీర్లు అంతా సంఘ నాయకులను ప్రశ్నించాలని, విచిత్రమైన అకౌంటింగ్ తో యువతను నిలువునా మోసం చేసిన ఘనత గత ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. యువత జీవితాలు బాగుండాలని కలలు కనే వ్యక్తినని, వాలంటీ-ర్లను ఆదుకునే విషయంలో సరైన దారి వెతుకుతామని శ్రీ పవన్ కళ్యాణ్ గారు హామీ ఇచ్చారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం కురుడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు చెప్పిన సమస్యలు అసాంతం విన్నారు. వాటిని రాసుకున్నారు. అనంతరం సమస్యలపై అధికారులకు తగు సూచనలు చేసి పరిష్కార మార్గాలు వెతకాలని చెప్పారు. ఈ సందర్భంగా కొందరు యువత వాలంటీర్ల సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకొచ్చారు. ఇకపోతే తన పర్యటనలో గిరిజనులు గంజాయి సాగు జోలికి వెళ్లొద్దని అన్నారు. గంజాయి కంటే తులసి, మారేడు మొక్కలు నాటడం మంచిది. మేము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీకు సమస్యలు ఉంటే వాటిని తీర్చడానికి మేము పని చేస్తాం. తప్పు జరిగినప్పుడు మాట పడటానికి కూడా సిద్ధంగానే ఉన్నాం. నాకు మొదట నుంచి ప్రకృతి అంటే ప్రేమ, అడవి అంటే అభిమానం. నేను గిరిజనుడుగా పుట్టలేదు కానీ నాలో గిరిజన మనస్తత్వం ఉంది. అడవి బిడ్డల ఆక్రందన, వేదన నా మనసుకు ఎప్పుడు తాకుతూనే ఉంటాయి. వారి కష్టం నా కష్టం అనుకుంటాను. అడవి బిడ్డల ప్రేమ, అభిమానం నా మనసుకు ఎప్పుడూ తాకుతూనే ఉంటుంది' అన్నారు. ఎకో టూరిజం అభివృద్ధిలో అరకు మండలం, సుంకరమెట్ట కాఫీ ఎస్టేట్స్ లో ఏర్పాటు చేసిన చెక్క వంతెనను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు రూ.19 లక్షల అంచనా వ్యయంతో కాఫీ తోటల మధ్య నిర్మించిన చెక్క వంతెనను పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. చెక్క వంతెన ప్రారంభానికి ముందు ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావుతో కలసి కాఫీ తోటల్లో మొక్కలు నాటారు. అనంతరం కాఫీ తోటల మధ్య ఆ వంతెనపై కెనోపీ వాక్ ప్రారంభించారు. ఉడెన్ బ్రిడ్జ్ పై నడుస్తూ ఆద్యంతం కాఫీ తోటల వివరాలను అటవీశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిల్వర్ ఓక్ చెట్ల మధ్య వేసిన కాఫీ మొక్కలు, ఎత్తయిన మొక్కలపైకి పాకిన మిరియాల పంటల సాగుపై ఆరా తీశారు. వంతెనపై ఏర్పాటు చేసిన ట్రీ-డెక్స్, పక్షి గూడు ఆకారంలో ఏర్పాటు- చేసిన బర్డ్ నెస్ట్ లను ఆసక్తిగా తిలకిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు- చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని తిలకించారు. ఎకో టూరిజం అభివృద్ధికి అటవీశాఖ అధికారులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. కాఫీ తోటల అభివృద్ధి, ఎకో టూరిజం అభివృద్ధికి సంబంధించి అధికారులకు సూచనలు చేశారు. ఇలాంటి ప్రాజెక్టులు మరిన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అరకు డిలైట్ కాఫీ బ్రాండ్ ప్రోమోషన్ తో పాటు- సుంకరమెట్ట ఎకో టూరిజం పోస్టర్లు, బ్రోచర్లను పవన్ కళ్యాణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ వీసీ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ కజూరియా, విశాఖ రీజన్ ఫారెస్ట్ చీఫ్ కర్జర్వేటర్ డాక్టర్ జ్యోతి తుల్లిమెల్లి, జిల్లా కలెక్టర్ శ్రీ దినేష్ కుమార్, గ్రామ సర్పంచ్ గెమ్మిలి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# బాంబు పేలుళ్ల ముష్కరులకు ఉరి

(మొదటి పేజి తరువాయి)
 ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం ధర్మాసనం సమర్ధించింది. అలాగే ఉరిశిక్షను ఖరారు చేసింది. సుమారు 45 రోజుల పాటు హైకోర్టు సుదీర్ఘంగా విచారణను జరిపింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం తీర్పును వెల్లడించింది. బాంబ్ బ్లాస్ట్లో వీరి కుట్రను గుర్తించి దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడించింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయబ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతోపాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం సుమారు 45 రోజులపాటు సుదీర్ఘ విచారణ జరిపి తీర్పు వాయిదా వేసింది. నేడు ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి

**పటేల్ సిద్ధాంతానికి..ఆర్ఎస్ఎస్ భావజాలం వ్యతిరేకం**

**జాతీయ నేతలపై బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల కుట్రలు**

**పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు**

**కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం**



అహ్మదాబాద్, ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి : సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు.బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. నెహ్రూ- పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా- ఆర్ఎస్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్ర్యోద్యమంలో తమ కృషిగా చూసేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి. వారు ఒక నాణానికి రెండు వైపుల వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు. పటేల్ సాహెబ్ అంటే నెహ్రూజీకి అపార గౌరవం ఉంది. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యునిగా చేయడంలో మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర పోషించారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకపోతే రాజ్యాంగం రచన జరిగి ఉండేదే కాదని 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో అంబేద్కర్ స్వయంగా చెప్పారని ఖర్గే గుర్తు చేశారు. 'రాజ్యాంగ రూపకల్పన జరిగినప్పుడు గాంధీజీని, పండిత్ నెహ్రూను, డాక్టర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్‌ను ఆర్ఎస్ఎస్ తీవ్రంగా విమర్శించిందని గుర్తు చేశారు. వారు రామ్‌లీలా మైదాన్‌లో రాజ్యాంగం, ఆ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాజ్యాంగానికి మనువాద లక్షాలు స్ఫూర్తి కాదని కూడా వారు అన్నారని ఖర్గే ఆరోపించారు. గాంధీ, బాబా సాహెబ్ విగ్రహాలను పార్లమెంట్ ప్రాంగణంలో నుంచి తొలగించి, ఒక మూలన పెట్టడం ద్వారా మోడీ ప్రభుత్వం వారిని అవమానించిందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను కాంగ్రెస్ గౌరవిస్తుంటుందని, దానిని ఎలా రక్షించాలో పార్టీకి తెలుసునని ఖర్గే స్పష్టం చేశారు. గాంధీతో సంబంధం ఉన్న సంస్థలను బిజెపి, సంఘ్ పరివార్ వ్యక్తులు స్వాధీనం చేసుకుని, వాటిని ఆయన సైద్ధాంతిక ప్రత్యర్థులకు అప్పగిస్తున్నట్లు కూడా ఖర్గే ఆరోపించారు.దేశంలో మతపరమైన విభజనలకు ప్రయత్నిస్తున్నారు. భారత్‌లోని ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా దేశ సేవలో నిమగ్నమై ఉంది. స్వాతంత్ర్య సమరంలో ఎంతో పోరాడింది. అలాంటి పార్టీకి ప్రస్తుతం దేశంలో వ్యతిరేక పరిస్థితులను సృష్టిస్తున్నారు. మన పార్టీని అంతం చేయాలని చూస్తున్నారు. స్వతంత్ర దేశం కోసం ఏమీ సాధించని వారే ఇదంతా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో సోనియా, రాహుల్, కెసి వేణుగోపాల్,దిగ్విజయ్ సింగ్ తదితరులు

# సింగపూర్‌లో అగ్నిప్రమాదం...

హైదరాబాద్, ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి : సింగపూర్‌లోని స్కూల్‌లో అగ్ని ప్రమాదం కారణంగా కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్‌కు గాయాలు కావడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తొలిసారి స్పందంచారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అరకు పర్యటనలో ఉండగా తనకు ఫోన్ వచ్చిందని తెలిపారు. తన కుమారుడు మార్క్ శంకర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం జరిగిందని తెలిపారన్నారు.ఈ ప్రమాదంలో మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయని వివరించారు. అయితే ప్రమాదం తీవ్రత ఇంతలా ఉంటుందని తాను ఊహించలేదని ఆయన స్పష్టం చేశారు. తన కుమారుడి ఆరోగ్య పరిస్థితిపై ప్రధాని మోదీ ఆరా తీశారన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు సహా ఈ ఘటనపై స్పందించిన ప్రతి ఒక్కరికీ పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలైన ఘటనపై పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. స్కూల్ పిల్లలు సమ్మర్ క్యాంప్‌నకు వెళ్లగా.. అక్కడ జరిగిన అగ్ని ప్రమాదంలో తన కుమారుడికి గాయాలైనట్లు తెలిపారు. సమ్మర్‌క్యాంప్‌లో అగ్నిప్రమాదం జరిగి నా కుమారుడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. సుమారు 30మంది చిన్నారులు సమ్మర్‌క్యాంప్‌లో ఉన్నప్పుడు ఈ ఘటన జరిగింది. అగ్నిప్రమాదం చిన్నదే అనుకున్నా.. తర్వాత దాని తీవ్రత తెలిసింది. నా పెద్ద కుమారుడు అకీరా పుట్టిన రోజే.. రెండో కుమారుడికి ఇలా జరగడం బాధాకరం. రాత్రి 9.30గంటలకు సింగపూర్ బయల్దేరుతాను. పొగపీల్చడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్యంపై ప్రభావం ఉండొచ్చని అన్నారు. ఈ ఘటన తెలుసుకొని అవసరమైన సహాయం చేసేందుకు చాలా మంది ముందుకొచ్చారు. ఈ సమయంలో నాకు అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలని తెలిపారు.

# దిగజారిన శాంతిభద్రతలు

(మొదటి పేజి తరువాయి)
 రాప్తాడులో జరిగిన ఘటన బాధాకరం అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలని సూచించారు.. అయితే, చంద్రబాబు ఎంత భయపెట్టినా, ప్రలోభాలు పెట్టినా ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీ గెలిచిందని తెలిపారు.. ఏపీలో ఎక్కడా శాంతి భద్రతలు లేవు.. ఎన్నికలు జరిగిన 57 స్థానాల్లో టీడీపీకి బలం లేదు.. అయితే, చంద్రబాబు ఎన్ని ప్రలోభాలు పెట్టినా 39 స్థానాల్లో వైసీపీ గెలుపొందిందన్నారు.. టీడీపీకి అనుకూలంగా లేదని 7 చోట్ల ఎన్నికలు వాయిదా వేయించారని ఫైర్ అయ్యారు.. రామగిరిలో తొమ్మిది ఎంపీటీసీ స్థానాలను వైసీపీ గెలిచింది.. అయినా.. టీడీపీ నేతలు ఎంపీపీ కోసం ప్రయత్నించి విఫలం అయ్యారన్నారు.. ఈ ఘటన తర్వాత 20 మంది దాడి చేసి లింగమయ్యను హత్య చేశారని ఆవేదన వెలిబుచ్చారు.. లింగమయ్య హత్య కేసులో కేవలం ఇద్దరిపైనే కేసులు పెట్టారు.. మరి, ఎస్ఐ సుధాకర్‌పై ఎందుకు చర్యలు తీసుకోరని నిలదీశారు.. లింగమయ్య భార్యతో బలవంతంగా వేలిముద్ర తీసుకుని కేసును బిల్డప్ చేశారు.. అసలు నిందితుల్ని వదిలేసి తూతూ మంత్రంగా ఇద్దరిపై కేసులు నమోదు చేశారని మండిపడ్డారు వైఎస్ జగన్.. పోలీసులే ఇష్టం వచ్చిన స్టేట్‌మెుత్తం రాసుకొని.. చదువురాని లింగమయ్య భార్యతో వేలిముద్ర తీసుకున్నారని విమర్శించారు.. బేస్ బాల్ బ్యాట్‌తో కొట్టి చంపారు.. ఈ విషయాన్ని పోలీసులు ఎక్కడా ప్రస్తావించలేదు.. చిన్న కర్రలతో కొట్టారని.. కేసును తప్పుదారి పట్టించేలా రాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. సాక్షులను కూడా నిందితులకు సంబంధించిన వారిని తీసుకోవడం దారుణమైన విషయం అన్నారు.

# ఇక పీ 4 పరుగులు

(మొదటి పేజి తరువాయి)
అలాగే మద్రాసు ఐఐటీ, ఇతర ప్రతిష్ఠాత్మక సంస్థలకు చెందిన 10 మంది నిపుణులను సభ్యులుగా నియమించాలన్నారు. ప్రజలకు మరింత మేలు చేసేలా, సుపరిపాలన అందించేందుకు ఇంకా ఏమేమి చేయొచ్చనే దానిపై ఈ సలహా మండలి అధ్యయనం చేసి సూచనలు చేసేలా ఉండాలన్నారు.ప్రజలకు ఎలాంటి ప్రభుత్వ సేవలు కావాలన్నా ఆన్‌లైన్, డిజిటల్, వాట్సాప్ గవర్నెన్స్ తదితర సాంకేతిక మార్గాల ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోను ద్వారా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించుకుని ప్రజలు సేవలు పొందేలా అవగాహన కల్పించడంతో పాటు వాట్సప్ గవర్నెన్స్‌ను మరింత విస్తృత పరిచేలా చూడాలని ఆదేశించారు. జూన్ 12 కల్లా ప్రభుత్వం డిజిటల్ రూపంలో అందించగలిగే సేవలన్నిటినీ వాట్సాప్ గవర్నెన్స్ పరిధిలోకి తీసుకురావాలని సీఎం స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా ఆర్టీజీఎస్‌లో డేటా అనుసంధాన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.
మొత్తం 500 సేవలు వరకు వాట్సప్ ద్వారా అందించేందుకు వీలుందని, అయితే ప్రస్తుతం 254 సేవలు వాట్సప్ గవర్నెన్స్ పరిధిలోకి తీసుకువచ్చామని.. వెయ్యికి పైగా సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని ఐటీ, ఆర్టీజీఎస్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ముఖ్యమంత్రికి వివరించారు.

# యూనివర్సిటీల్లో 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

(మొదటి పేజి తరువాయి)
 పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంలో గత ప్రభుత్వం విఫలమైన తీరు రాష్ట్రం అభివృద్ధికి అడ్డు పడిందని చెప్పారు. ఈ మేరకు జరిగిన పొరపాట్లను గుర్తిస్తూ, సరిచేస్తూ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో గల ఖాళీలను నింపుతూ, నాణ్యతగల బోధనకు అవసరమైన మానవ వనరులను సమకూర్చే దిశగా ఈ చర్యలు ఎంతో కీలకమని వ్యాఖ్యానించారు. ఈ పోస్టుల భర్తీతో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు కొత్త ఊపిరి లభించనుంది. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందించేందుకు ఇది కీలక దశగా మారనుంది. ముఖ్యంగా పేద కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులకు ఇది ఒక రకం న్యాయం కూడా. విద్యారంగాన్ని బలోపేతం చేయడమే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి మించిన దారి అంటూ, ముఖ్యమంత్రి పేర్కొంటూ ఈ పక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి : రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మరింత వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా సేవలు అందించేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ కొనసాగుతున్నదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా, డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి వేచిచూడాల్సిన అవసరం లేకుండా, కేవలం 10-15 నిమిషాల్లో ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నామని ప్రకటించారు. మొదటి దశగా రాష్ట్రంలోని 144 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 22 కార్యాలయాల్లో ఈ విధానం ఏప్రిల్ 10 నుంచి అమల్లోకి రానుంది. హైదరాబాదులో ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లాలో సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లాలో శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట వంటి ప్రాంతాల్లో ప్రారంభించ నున్నారు. ఒకేసారి ఎక్కువ దస్తావేజులు సమర్పించడం వల్ల జరిగే జాప్యాన్ని నివారించేందుకు ప్రతి కార్యాలయంలో పని వేళలను 48 స్లాట్లుగా విభజించారు. ప్రజలు స!గషసశషు.ష!శెగశశ.గు. వెబ్‌సైట్ ద్వారా అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని, నిర్ణీత సమయంలో హాజరై రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు. అత్యవసరంగా రాబోయే వారికి ప్రతిరోజూ సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య ఐదు వాక్-ఇన్ రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉంటు-ంది. స్లాట్ బుకింగ్ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అధిక రద్దీ ఉన్న కార్యాలయాలకు అదనపు సబ్-రిజిస్ట్రార్లను నియమించనున్నట్లు- మంత్రి తెలిపారు. ఉదాహరణగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్-రిజిస్ట్రార్లు నియమించబడ్డారు. తద్వారా అక్కడ 144 స్లాట్లు- అందుబాటు-లో ఉంటాయి. పని భారాన్ని సమతుల్యం చేయడం కోసం, అధిక రద్దీ ఉన్న మరియు తక్కువ రద్దీ ఉన్న కార్యాలయాల పరిధిని సమీక్షించి విలీనం చేస్తామని, మొదటగా చంపాపేట - సరూర్ నగర్ కార్యాలయాలను విలీనం చేస్తున్నట్లు- మంత్రి వివరించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 9 ఏప్రిల్ 2025

# ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించండి.

## -ప్రజా అవసరాల మేరకు కృషి చేయండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 08 :**
ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన క్రింద ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు 19 గ్రామాలు ఎంపిక చేశామని అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలను సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన పథకంపై గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, జిల్లా అధికారులు, గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన క్రింద ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికల రూపొందించాలని సంబంధిత అధికారులు, సర్పంచ్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమం క్రింద ఎంపిక చేసిన 19 గ్రామాల్లో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గతంలో సంసద్ ఆదర్శ్ గ్రామీణ యోజన క్రింద గ్రామాలను అభివృద్ధి చేసేందుకు సంబంధిత పార్లమెంటు సభ్యులు వారి పదవి కాలంలో ఒక్కొక్క గ్రామాన్ని తీసుకొని అభివృద్ధి చేసేవారన్నారు. ఇందుకు అనుబంధంగా ఈ పథకాన్ని ఇంకా ప్రధానంగా ఎస్సీ జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలను గుర్తించి వారిని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

చాగలమర్రి మండలంలోని మద్దూరు, పెద్దబోదనం, పాణ్యం మండలంలోని చెందిన గోనవరం, కొండజూటూరు, జూపాడుబంగ్లా మండలంలోని పి.గణపురం, నంద్యాల మండలంలోని రాయమల్పురం, రుద్రవరం మండలంలోని పెద్దకంబులూరు, వెలుగోడు మండలంలోని అదుల్లపురం, గోస్పాడు మండలంలోని సంబవరం, పసురపాడు, బేతంచెర్ల మండలంలోని గొల్లగుట్ట, కోవెలకుంట్ల మండలంలోని సౌదరిదిన్నె, మహానంది మండలంలోని తమ్మడపల్లి, మసీదుపురం, పాములపాడు మండలంలోని వేంపెంట, మిడ్తూరు మండలంలోని అలగనూరు, చెరుకుచెర్ల, ఆత్మకూరు మండలంలోని వడ్లరామపురం, ఆళ్లగడ్డ మండలంలోని పాతకందూర్ గ్రామాలను ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన క్రింద ఎంపిక చేసి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం గ్రామాల అభివృద్ధి కోసం 20 లక్షలు మంజూరు చేయడంతో పాటు అదనంగా అడ్మిన్ కాస్ట్ పరంగా లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకు గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలు గ్రామాలను ఆదర్శ గ్రామంగా తీర్చుదిద్దడానికి ఎక్కువ శాతం సిసి రోడ్లు, బిటి రోడ్లకే ఎక్కువ శాతం ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామాల్లో పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా చదివిన వారు ఎంతో మంది ఉన్నాయని వారిలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడానికి స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయవచ్చన్నారు. సోలార్ ఫలకల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు నుండి నీరు తీసుకోవచ్చు అని, గ్రామాల్లో చాలా వరకు స్మశాన వాటికలో అభివృద్ధి చేసి వీధి దీపాలు, స్నానపు గదులు, పూల మొక్కల పెంచొచ్చన్నారు. గ్రామాల్లో అందరీ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ పరంగా గ్రామ పంచాయతీ ఒక డ్రోన్ కొనుగోలు చేసి ఉపాధి పొందవచ్చు లాంటి అంశాల ద్వారా గ్రామ అభివృద్ధి ప్లాన్ తయారు చేసేలా ఉండాలని జిల్లా కలెక్టర్ గ్రామ సర్పంచులకు, ఎంపిడిఓలకు సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తెరిగి భవిష్యత్తులో ఉపయోగపడేలా చూడాలన్నారు. గ్రామాల్లో టాయిలెట్స్ లేక ఇబ్బంది పడే వారి కోసం కమ్యూనిటీ టాయిలెట్స్ ఏర్పాటు చేయవచ్చన్నారు. గ్రామ ఖర్చును తగ్గించు గ్రామ ఆదాయాన్ని పెంచుకునే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. సిసి రోడ్లు ఉపాధి హామీ పనుల ద్వారా ఇంకా ఐదు వందల కోట్లకు అనుమతులు ఇవ్వడానికి కలెక్టర్ కు అవకాశం ఉంటుందని అందుకు సిసి రోడ్లు, బిటి రోడ్లు కాకుండా గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలను ఆదేశించారు. గ్రామాలను మోడల్ సోలార్ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు చర్యలు తీసుకోవాలన్నారు. రూఫ్ ఉన్న ప్రతి ఇంటి పైన సోలార్ ఫలకల ఏర్పాటు చేయాలన్నారు. అందుకు కేంద్ర ప్రభుత్వం ఒక కిలో వాట్ కు 30 వేలు, రెండు కిలో వాట్ లకు 60 వేలు, మూడు కిలో వాట్ యూనిట్లకు 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైపు నుండి కూడా బిసిలకు 20వేల రూపాయలు సబ్సిడీ ఇచ్చే సదుపాయం ఉందన్నారు. మిగిలిన మొత్తానికి బ్యాంకులు రుణం కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక కిలో వాట్ సోలార్ ఫలకల ఏర్పాటు ద్వారా రోజుకు 4 యూనిట్ల, 2 కిలో వాట్ల సోలార్ ఫలకల ద్వారా రోజుకు 8 యూనిట్లు, 3 కిలో వాట్ల సోలార్ ఫలకల ద్వారా రోజుకు 12 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అందుకు గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పీటీసీ, పంచాయతీ సెక్రటరీ ఇళ్లపై ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో పాడి పశువులు ఎక్కువగా ఉంటాయి కాబట్టి బయో గ్యాస్ ప్లాంటు ఏర్పాటు చేసి వాటి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గ్రామ సర్పంచులకు వివరించారు.

# వచ్చే జూన్ నాటికి హంద్రీనీవా ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

### అధికారులను ఆదేశించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.

**పత్తికొండ ప్రతినిధి ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి**
వచ్చే జూన్ నాటికి హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి నేటి సామర్థ్యం పెంచేందుకు చేయాల్సిన పనులు యుద్ధ ప్రాతి పదికన పూర్తి పూర్తిచేయాలని రాష్ట్రజలవనరుల శాఖ మంత్రి నిమ్మలరామానాయుడు అధికారులను ఆదేశించారు. అందరినీవా ప్రాజెక్టు పనులు పరిశీలించేందుకు మంగళవారం రాష్ట్ర జలవనిమ్మ శాఖా మధ్యలో నిమ్మల రామానాయుడు మంగళవారం పత్తికొండ నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కే.ఈ శ్యాం కుమార్ ఆధ్వర్యంలో మంత్రి నిమ్మల రామానాయుడుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పత్తికొండ బైపాస్ లో గల వినాయక ఘాటు వద్ద హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులను స్థానిక ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ తో కలిసి మంత్రి పనులు పరిశీలించారు. దుదే కొండ గ్రామ శివారు పరిధిలోని హంద్రీనీవా ప్రధాన కాలువ కిలోమీటర్ 114 వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్ద జల వనరుల శాఖ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, వచ్చే జూన్ నాటికి హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి తక్షణం చేయాల్సిన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.రాయలసీమలోని నాలుగు జిల్లాలకు సంబంధించి జీవనాడి అయిన హంద్రీ నీవా ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. అందువల్లనే రాష్ట్రంలో ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా కనీవిని ఎరుగని రీతిలో ఏడాది బడ్జెట్లో అత్యధికంగా హంద్రీనీవాకు రూ.3243 కోట్లు కేటాయించారని గుర్తుచేశారు.





# శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలకు మంత్రి ఫరూక్ కు ఆహ్వానం.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 8:**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతోత్సవము 11-04-2025 వ తేదీ శుక్రవారం ఉదయం 9:30 నిమిషములకు పద్మావతి నగర్ ఆర్చ్ దగ్గర ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పుష్పమాలంకరణ అలాగే ఉదయం 10:30 కి బొమ్మలసత్రం నందుగల బీసీ బాలికల వసతిగృహం నందు మీటింగ్ నిర్వహించబడడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశాల మేరకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఓబులేసు, బీసీ హాస్టల్ వెల్ఫేర్ అధికారులు వేణుగోపాల్, సురేష్ వచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మర్యాదపూర్వక కలిసి వారికి ఆహ్వాన పత్రిక ను అందజేయడం జరిగింది

# హత్యాయత్నం కేసులో నలుగురు ముద్దాయిల అరెస్టు.



ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 08: రామ పుల్లయ్య అనే వ్యక్తి పై హత్యాయత్నం కేసులో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నంద్యాల తాలూకా రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలంలోని బుక్కాపురం గ్రామానికి చెందిన మెహతాజ్ అనే మహిళ గోస్పాడు మండలం జూలేపల్లి గ్రామానికి చెందిన వడ్డే రామ పుల్లయ్య అనే వ్యక్తితో కలిసి వెళ్లిపోయిందని తెలిపారు. వారు ఇరువురు మదనపల్లి లో ఉండగా గుర్తించి ఆమె తండ్రి ముల్లా కరిముల్లా, భర్త రసూల్ ,తల్లి ఫాతిమా , కలిసి అక్కడినుండి కారులో మెహతాజ్ సహా తీసుకొని రాగా పథకం ప్రకారం ఆమె తల్లి, తండ్రి, భర్తతోపాటు మెహతాజ్ కలిసి ఈ ఏడాది ఫిబ్రవరి 22 న రాత్రి దాదాపు 11 గంటల సమయంలో రామ పుల్లయ్యను మహానంది మండలంలోని శ్రీనగరం సమీపంలోని అరటి తోటలోనికి చంపాలని ఉద్దేశంతో తీసుకొని పోయి దాడి చేసి కత్తితో పొడిచి గాయపరిచి మరణించారని వదిలిపెట్టి పోయినట్లు సీఐ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ సంఘటనకు సంబంధించి ఆరోజు మహానంది పోలీసులకు సమాచారం రావడంతో బాధితుడుని చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. ఈ సంఘటనకు సంబంధించి నలుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 4 వార్డ్ లో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 08:
నంద్యాల టౌన్ 4 వార్డ్ టిడిపి ఇంచార్జి షేక్ మజీద్ ఆధ్వర్యంలో 4 వార్డ్ లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. నంద్యాల 4 వార్డు లో ప్రజల దాహార్తిని తీర్చేల చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇంచార్జ్ షేక్ మజీద్ ను అభినందించారు %శ్రీ%. అలాగే రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశాలతో నంద్యాలలోని ప్రధాన కూడళ్ళలో చలువ పందిర్లు మరియు వివిధ ప్రధాన సెంటర్ల నందు చలి వేంద్రాలు ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే వివిధ స్వచ్ఛంద సంస్థల సైతం చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలన్నారు.
ఈ కార్యక్రమంలో డియాల రంగ ప్రసాద్ , భాషా ఖాన్ , బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా, ఉప్పరి సురేష్ కుమార్, బద్రిశెట్టి రవి , చిన్న యూసుఫ్ , చిన్న సలాం , సునీల్ , హల్దీరామ్, ఆనంద్ కుమార్, వాహిద, ఖాజ , సోహెల్, షఫీ ఉల్లా, ఖాదర్ బాషా , అలబ ఖాఫ్, మాధవరావు , గంగాధర్, బోరింగ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# ‘పురమిత్ర’ యాప్ ద్వారా నగరపాలక సేవలు పొందండి

### నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ

**కర్నూలు ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి**
రాష్ట్ర ప్రభుత్వం నగరాల్లో, పట్టణాల్లో స్థానిక సంస్థల సేవలను పౌరులకు సులువుగా అందించేందుకు వీలుగా రూపొందించిన ‘పురమిత్ర’ యాప్‌ను నగర ప్రజలు డౌన్లోడ్ చేసుకుని నగరపాలక సంస్థ సేవలను సులువుగా పొందాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పార్కుల్లో పరికరాలు, రహదారుల మరమ్మత్తులపై ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ రుసుములను సైతం చెల్లించవచ్చని, ప్లేస్టోర్ లేదా యాప్‌స్టోర్ నుండి పురమిత్ర యాప్‌ను ప్రజలు డౌన్లోడ్ చేసుకోవాలని అదనపు కమిషనర్ సూచించారు.

# అంధకారంలో బసాపురం గ్రామం.

## -విద్యుత్ అంతరాయంతో ప్రజల ఇబ్బందులు.

**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 08:**
మహానంది మండలం బసాపురం గ్రామంలో విద్యుత్ అంతరాయంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.ఒకవైపు భానుడి ప్రతాపంతో మండుతున్న ఎండలు, ఉక్కపోత, మరో వైపు విద్యుత్ అంతరాయంతో జనం అల్లాడిపోతున్నారు. మంగళవారం రాత్రి 7 గంటల నుంచి కరెంటు లేక,చిన్నపిల్లలు, వృద్ధులు ,తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రోజంతా కష్టపడి ఇంటికి చేరుకున్న కూలీలు రాత్రి సమయంలో కరెంటు పోవడంతో ఉక్కపోత, దోమల దండయాత్ర కారణంగా నిద్ర లేక మళ్లీ ఉదయం తమ పనులకు వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సివస్తానని తెలిపారు. విద్యుత్ సిబ్బందికి చరవాణి సంప్రదిస్తే స్పందించడం లేదన్నారు. విద్యుత్ అధికారులు స్పందించి కరెంటు అంతరాయం లేకుండా చూడాలని కోరుతున్నారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# జిల్లాలో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు.

**కళాశాలలు, బ్యాంకు అధికారులు, విద్యార్థులు, ఎన్జీవో, మీడియా భాగస్వామ్యంతో ప్రజల్లో సైబర్ మోసాలపై అవగాహన తేవడమే ముఖ్య ఉద్దేశ్యం**

**సైబర్ నేరాలు ఎలా జరుగుతాయి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే వాటిపై ప్రజలలో చైతన్యం కలిగించే దిశగా చర్యలు**

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ ఏప్రిల్ 08:
ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు వేగంగా విస్తరిస్తూ ప్రజల్ని విపత్తులోకి నెట్టేస్తున్నాయి. సాంకేతికత అభివృద్ధితో పాటు, సైబర్ నేరగాళ్లు కూడా తమ నైపుణ్యాలను పెంచు కుంటున్నారు. డేటా దొంగిలించడం, మోసపూరిత ఫోన్ కాల్స్, ఈమెయిల్ మోసాలు, సోషల్ మీడియాలో మోసాలు, బ్యాంకింగ్ డేటా దొంగిలించడం, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఫేక్ సైట్లు, సోషల్ మీడియాలో భయపెట్టే సందేశాలు పంపడం వంటి నేరాలు చాలా మందిని వలలో వేసుకుంటున్నాయి. ముఖ్యంగా, బలహీనమైన పాస్‌వర్డ్లు, అవగాహన లేకుండా క్లిక్ చేసే లింక్స్, మీ వ్యక్తిగత వివరాలను పంచు కోవడం వంటి చర్యలు సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్నాయి.
ఈనేపథ్యంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లాలోని ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిరక్షరాస్యుల నుండి ఉన్నత చదువులు చదివిన వారి వరకు సైబర్ మోసాలపై అవగాహన తేవాలని జిల్లా పోలీసు అధికారులు వారి సిబ్బందితో విశృతంగా అవగాహన కల్పించడం జరుగుతుంది. నంద్యాల జిల్లాను సైబర్ సేఫ్ జిల్లాగా చెయ్యాలనే ముఖ్య ఉద్దేశంతో సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయి, వీటికి అడ్డుకట్ట వేయాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు వివిధ పద్దతుల ద్వారా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చెయ్యడం జరిగింది.
రద్దీ ప్రంతాలు, పాఠశాలలు/కళాశాలల వద్ద సైబర్ అవేర్నెస్ పోస్టర్లను అతికిస్తాం. పోలీసు సిబ్బందిని ఆయా పరిధుల్లోని విద్యా సంస్థలకు పంపి విద్యార్థులను సైబర్ వలంటీర్లుగా నమోదు చేయించి తద్వారా ఆయా కుటుంబాలలో సైబర్ మోసాలపై అవగాహన కల్పిస్తున్నాం. కళాశాలలు, బ్యాంకు అధికారులు, విద్యార్థులు, ఎన్జీవో మరియు మీడియా ప్రతినిధులను భాగస్వామ్యులను చేసుకుంటున్నాం.ముందుగా వీరందరికీ సైబర్ నేరాలపై అవగాహన చేసి తద్వారా ప్రజలకు చైతన్యం కలిగేలా చర్యలు తీసుకోవడం జరిగింది.
ఏదైనా సైబర్ క్రైమ్ నేరాలు జరిగినప్పుడు కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సైబర్ క్రైం పోర్టర్ ఎన్.సి.ఆర్.పి లో గాని, **www.cybercrime.gov.in** వెబ్ సైట్ లో గాని,1930 కు కాల్ చేసి గాని ఫిర్యాదు చేసి గాని లేదా మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి గానీ మీరు ఫిర్యాదు చేసిన మీ వివరాలు గొప్పంగా ఉంచడం జరుగుతుంది.అవగాహన లేకపోవడం...అత్యాశ, అమాయకత్వం వల్ల ప్రజలు ఎలా సైబర్ నేరాల ఉచ్చులో పడతారో పూసగుచ్చినట్లు వివరించారు. సైబర్ క్రైం ఏఏ కోణాల్లో జరుగుతాయి, వాటిని నిరోధించాలంటే ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన చేశారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్టు/ కొరియర్ ఫ్రాడ్స్ , ఇన్వెస్ట్మెంట్ / క్రిప్టో కరెన్సీ / స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ... డెబిట్ / క్రెడిట్ కార్డు ఫ్రాడ్/ యూపీఐ ఫ్రాడ్ ... పార్ట్ టైం జాబ్ / టాస్క్ /జాబ్ ఫ్రాడ్ ... ఏపీకే/ లింక్ / మెసేజీ ఫ్రాడ్... ఏఈపిఎస్ ఫ్రాడ్ , ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్ మొదలగు వాటి గురించి జిల్లా పోలీసు అదికారులు వారి సిబ్బంది ద్వారా అవగాహన కలించడం జరుగుతుంది.
సైబర్ నేరగాళ్ళు మొదటగా మన ఇన్ఫర్మేషన్ ను సోషల్ మీడీయా/డేటా బేస్/వేరే ఏదైనా పద్ధతుల నుండి కలెక్ట్ చేసుకుంటారు.
సైబర్ నేరగాళ్ళు మొదటగా మనకు కాల్ చేసి మీ మీద ఒక పార్సెల్ వేరే దేశంకు బుక్ అయింది అందులో నిషేధిత మాదక ద్రవ్యాలు వున్నాయి అందుకు సంబంధించిన ఆదారాలు మా దగ్గర వున్నవి మీ మీద కేసు రిజిస్టర్ చేయడం జరిగింది అని చెప్పుతారు.
సైబర్ నేరగాళ్ళు నేరుగా వీడియో కాల్ చేసి బ్యాక్ గ్రౌండ్ లో నిజమైన పోలీస్ లు లాగే నమ్మేలా చేస్తారు. సైబర్ క్రైమ్ నేరగాళ్ళు మీ మీద అరెస్ట్ వారెంట్ వుంది అని మనకు ఫేక్ ఫైర్ పంపుతారు, అది నిజమే అని మనం నమ్మి మనం వాళ్ళు చెప్పిన విధంగా చేసేలా ప్రేరేపిస్తారు. తరువాత వాళ్ళు కేసు నుండి తప్పించాలంటే, చెప్పిన విధంగా అమౌంట్ ను వెంటనే వారి అకౌంట్ కు పంపమని, ఈ విషయంను ఎవరితోను చర్చించవద్దు అని చెప్తారు.
కావున ప్రజలు గ్రహించవలసిన విషయం ఏదంటే పోలీసులు ఎప్పుడూ డిజిటల్ అరెస్టులు చేయరని గమనించాలి. ధైర్యంగా ఎదుర్కోవాలి. అవతలి వ్యక్తులు పోలీసులు అనగానే ఏదో జరగబోతోందనే టెన్షన్ పడాల్సిన పని లేదు. అదంతా ఫేక్ అని దృఢంగా ఉండాలి. మీ స్మార్ట్ ఫోన్ నందు ప్లే స్టోర్ నందు ఫేక్ లోన్ అఫ్స్ ఇన్స్టాల్ చేసుకోవద్దు.
లోన్ యాప్ లకు మీ ఫోన్ లోని కెమెరా,కాంటాక్ట్, మీడియా,గ్యాలరీ,లోకేషన్ పర్మిషన్, ఆధార్, ఓటిపిలను ఇవ్వకండి. ఈ పర్మిషన్ లు అడుగు తున్నారంటే ఆ యాప్ ప్రమాదకరమని గుర్తించండి తద్వారామీ ఫోన్ లోని వ్యక్తిగత సమాచారాన్ని, ఫోన్ నెంబర్లను ఫోటోలను ముందుగా దొంగలిస్తారు.
వ్యక్తిగత సమాచారం ఆధారంగా మీ ఫోటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకు, స్నేహితులకు పంపిస్తామని బ్లాక్ మెయిల్ చేస్తూ ఎక్కువ డబ్బు కోసం వేధిస్తారు. మీరు తీసుకున్న లోన్ చిన్నదే. కానీ ఎంత డబ్బు చెల్లించినా ఇంకా బాకి ఉన్నారంటూ బ్లాక్ మెయిల్ చేస్తారు. మహిళలు/యువతులు ఆన్లైన్ స్నేహల పట్ల జాగ్రత్తగా ఉండండి.
సైబర్ నేరస్థులు మీతో స్నేహం చేయడానికి తరచుగా నకిలీ ప్రొఫైల్లను సృష్టిస్తారు. ఫేస్బుక్ స్నేహితుడిని విశ్వసించవద్దు. అసలు అనుమానం రాకుండా వచ్చిన కాల్స్‌కి, మెసేజ్‌లకు సమాధానం ఇవ్వకుండా ఉండటం మంచిది.

**మీ వ్యక్తిగత వివరాలను ఎవరికీ వెల్లడించవద్దు.**
ఒకే ఒక్క క్లిక్ మీ డేటాను అపహరించగలదు. ఇ-మెయిల్, ఎస్ఎంఎస్, సోషల్ మీడియాలో వచ్చిన అనుమానాస్పద లింక్స్‌ను క్లిక్ చేయకండి. మీపర్సనల్ డేటాను దొంగాలిస్తారు.మీ పాస్‌వర్డ్ లు భద్రంగా ఉంచుకోండి. వాటిని ఎవరితోనూ పంచుకోవద్దు. ఎప్పటికప్పుడు మీ పాస్‌వర్డ్లను మారుస్తూ ఉండండి. యువత పార్ట్ టైమ్ జాబ్ ఆఫర్లు, ఇంటర్నెట్/ మెసేజింగ్ ప్లాట్ ఫామ్ లు మొదలైన ఇతర ప్రకటనలకు ఆకర్శితులవుతుంటారు.
వారి ఆశను అవకాశంగా తీసుకొని తక్కువ సమయంలో డబ్బు రెట్టింపు అవుతుందని అధిక జీతం లేదా కమీషన్లు లేదా అధిక రాబడి వస్తుందని స్కామర్లు వాగ్దానం చేస్తారు.ప్రకటనలు/ఎస్ ఎం ఎస్ ల ద్వారా సాధారణంగా ఒక లింక్ ఉంటుంది. ఇది నేరుగా టెలిగ్రామ్/వాట్సాప్ చాట్ లో చేరమని వారిని అడుగుతారు. పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరిట విదేశీ నంబర్ల నుండి వచ్చే మోసపూరిత వాట్సప్ సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండండి.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో
# తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు.

**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 08:**
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా భగవత్ ప్రార్థన, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, మృత్సంగ్రహణం,అంకురార్పణ, కలశస్థాపన, గరుడ ప్రతిష్ఠ, చతుస్థానార్చన, ధ్వజారోహణం, సంతాన,దేవతా ఆహ్వానం, భేరి పూజ, మూల మాత్ర హెూమములు, లఘు పూర్ణాహుతి, పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

**ఐదు రోజులపాటు శ్రీ వెంకటేశ్వర స్వామివార్లకు విశేష పూజా కార్యక్రమాలు.**

గాజులపల్లె గ్రామంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తృతీయ



వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల సందర్భంగా 9వ తేది బుధవారం ద్వాదశి రోజున చతుస్థానార్చన, మూల మంత్ర హెూమములు వాస్తుపూజ, లఘు పూర్ణాహుతి, చతుస్థానార్చన శ్రీ మహా సుదర్శన హెూమం, లఘు పూర్ణాహుతి పూజల అనంతరం తీర్థప్రసాదాలు వితరణ ఉంటుందని ఆలయ కమిటీ, శ్రీ వారి సేవా కమిటీ సభ్యులు తెలిపారు.10 వ తేది గురువారం త్రయోదశి రోజున చతుస్థానార్చన, శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ హెూమం, లఘు పూర్ణాహుతి సాయంత్రం చతుస్థానార్చన, లఘు పూర్ణాహుతి, ఎదురుకోల్లు పూజలు,11వ తేది శుక్రవారం రోజు చతుస్థానార్చన, లఘు పూర్ణాహుతి, తిరుకళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని,సాయంత్రం తిరువీధి సేవ (గ్రామోత్సవం)అనంతరం చతుస్థానార్చన, శ్రీ లక్ష్మీ హెూమం, లఘు పూర్ణాహుతి పూజలు జరుగుతాయన్నారు.12 వ తేది శనివారం పౌర్ణమి రోజు ఉదయం స్వామి అమ్మవార్లకు చతుస్థానార్చన, చక్రస్నానం, ధ్వజా అవరోహణం, మహా పూర్ణాహుతి, సాయంత్రం ద్వాదశ ఆవరణ ప్రదక్షణ (ద్వాదశ ఆరాధన), శ్రీ పుష్పయాగం, ఏకాంతసేవ పూజలు జరుగుతాయన్నారు. గ్రామంలోని ప్రజలు, పెద్దలు అందరూ పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు దిగ్విజయం చేయాలని కోరారు.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ
# ఈనెల 11న నంద్యాలకు రాక.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 08:** నంద్యాల పట్టణంలో ఇళ్ల స్థలాల కోసం అర్జీలు పెట్టుకున్న అర్జీదారుల సమావేశమునకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఈనెల 11 వ తారీకు నంద్యాలకు వస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు తెలిపారు.నంద్యాల సిపిఐ కార్యాలయంలో ఇంటి స్థలాల అర్జీదారుల సమావేశం మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు డి శ్రీనివాసులు మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవి హాజరైనారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం రంగ నాయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలు అనేకమంది ఉన్నారు వారికి ఇంటి స్థలాల కోసం సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు గత మూడు నెలల నుండి దశల వారిగా అర్జీదారులతో ఆందోళనలు నిర్వహిస్తూ సచివాలయాల లో ఎమ్మార్వో కార్యాలయంలో . వ్యక్తిగత అర్జీలు ఇప్పించడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రకారం పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు నివాసయోగ్యంగా ఉండే ప్రాంతాలలో ఇంటి స్థలాలు ఇచ్చి హౌసింగ్ కు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఈ సమస్యలపై ఈ నెల 11 వ తారీకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటి స్థలాల అర్జీదారులు పాల్గొన్నారు.

## వందేమాతరం గీతం రచించిన
# శ్రీ బంకించంద్ర ఛటర్జి సేవలు చిరస్మరణీయం.

**-మా తెలుగు తల్లికి మల్లె పూదండ రచయిత శంకరంబాడి సుందరాచారి సేవలు చిరస్మరణీయం.**
**-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మ ద్ రఫి.**

**ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 08:**
డోన్ పట్టణం నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో స్వాతంత్ర్యసమరయోధులు శ్రీ మంగళ్ పాండే వర్ధంతి మరియు శ్రీ వందేమాతరం గీతం రచించిన శ్రీ బంకించంద్ర ఛటర్జి వర్ధంతి మరియు ఏప్రిల్ 08 న మా తెలుగు తల్లికి మల్లె పూదండ రచయిత శంకరంబాడి సుందరాచారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూల మాలవేసి ఘణంగా నివాళులు అర్పించారు.వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.
1) మంగళ్ పాండే 19 జులై 1827న ఉత్తరప్రదేశ్‌లోని నగ్వ గ్రామంలో దివాకర్, అభైరని పాండే లకు జన్మించాడు. ఈయన సిపాయిల తిరుగుబాటు చేసిన దీరుడు. మన భారతదేశనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కావాలని కలలుకన్న మహనీయుడు అతడు. అతడి పేరు వింటేనే బ్రిటిష్ వారి గుండెలో చలి జ్వరం పుట్టించిన మన భారతదేశ సింహస్వప్నం శ్రీ మంగళ్ పాండే మన దేశ స్వతంత్ర్య సంగ్రామంలో బొబ్బిలిపులిలా పోరాడిన ధీరుడు.బ్రిటిష్ సార్జెంట్ మీద దాడిచేసి అతని సహాయకుడిని గాయపరచాడు. దానికి సార్జెంట్.. మంగళ్ పాండేను మతపిచ్చి పట్టినవాడిగా భావించి పాండేను బంధించాలని జమిందార్‌ను



ఆజ్ఞాపించాడు. జమిందార్ కూడ వారి ఆజ్ఞను తిరస్కరించడం ద్వారా సిపాయిల తిరుగుబాటు మొదలైంది. బ్రిటిష్ వారిని భారత సిపాయిలు ఊచకోత కోశారు. దీంతో మంగళ్ పాండేను, జమిందార్‌ను బ్రిటిష్ ప్రభుత్వం పట్టుకొని 1857 ఏప్రిల్ 8 న ఉరితీసింది. పాండే స్ఫూర్తితో మధ్య భారతదేశంలో అనేక మంది మహనీయులు స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాడారు. సిపాయిల తిరుగుబాటు తర్వాత సంభవించిన కీలక పరిణామం... ఈస్టిండియా కంపెనీ శకం ముగియడం. దాని స్థానంలో ఇంగ్లండ్ ప్రభుత్వం వైశ్రాయ్‌లను, గవర్నర్ జనరల్స్‌నీ పెట్టి భారతదేశాన్ని పాలించింది. ఆ తర్వాత 1885 నుంచి 1947 వరకు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిందే... మన భారత జాతీయోద్యమం.మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత శ్రీ మంగళ్ పాండే సేవలకు గుర్తుగా ప్రభుత్వం 1984లో పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేసింది. మంగళ్ పాండే లాంటి దేశభక్తుల ద్వారా యువత మరియు మనమంత ప్రేరణ పొందాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు
2)శ్రీ బంకించంద్ర ఛటర్జీ 27 జూన్, 1838 న జన్మించారు.ఈయన పేరు శ్రీ బంకించంద్ర ఛటోపాధ్యాయ్'. బ్రిటిష్ వారు పలకలేక 'ఛటర్జీ' అని పిలువసాగారు. బ్రిటిష్ వారిని అనుకరిస్తూ ప్రపంచంకూడా 'ఛటర్జీ' అని పిలవడం ప్రారంభించింది. ఇతను బెంగాలీ కవి, వ్యాసరచయిత మరియు సంపాదకుడు. ఇతని రచన వందేమాతరం ఇతనికి మంచి పేరు తెచ్చి పెట్టింది. ఇతను వ్రాసిన ఆనంద్ మఠ్ అనే నవలనుండి ఈ గీతాన్ని సంగ్రహించారు. ఈ గీతం భారత స్వతంత్ర సంగ్రామంలో సమరశంఖంగా పనిచేసింది. ఆధునిక భారతీయ సాహిత్య చరిత్రలో బంకించంద్ర చటర్జీ అగ్రగణ్యుడు. ప్రపంచ సాహిత్య చరిత్రలో జాతుల విముక్తి పోరాటాలలో, స్వాతంత్ర్య సమర చరిత్రలో ఒక మహా కవి రచించిన దేశభక్తి గీతం తన జాతి జనులను ఉత్తేజపరిచి, ఉద్యమింపజేసిన సంఘటన, బంకించంద్రుడి విషయంలో లాగ మరొక దేశంలో, మరొక దేశ స్వాంతత్ర్యోద్యమంలో సంభవించలేదు. భారతదేశ స్వాతంత్ర్యోద్యమం ఒక నిర్ణాయక ఫలసిద్ధి దిశగా చైతన్యవంతమవుతున్నప్పుడు వందేమాతరం గీతం దాని వేగాన్ని త్వరితం చేసింది ఈయన 8 ఏప్రిల్ 1894న స్వర్గస్తులైనారు.మన దేశం కోసం అహర్నిషలు కష్టపడి మనకు స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయులను అనుక్షణం స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.



## విద్యుత్ కాంతులతో విరాజిల్లుతున్న
# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం.

మహానంది ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి :
మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం విద్యుత్ వెలుగులతో శోభను సంతరించుకుంది. తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆలయ కమిటీ, శ్రీ వారి సేవా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయం అంతటా ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులు విరజిల్లుతున్నాయి. వెంకటేశ్వర స్వామి ఆలయ రంగురంగుల దీపాలతో చూపరులను కనువిందు చేస్తున్నాయి. ఆలయ ముఖద్వారాన్ని పూలతో సుందరంగా అలంకరించారు.

# ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత రక్త దాన శిబిరము.



నంద్యాల ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి:
నంద్యాల పట్టణం లోని ప్రతాప్ దియేటర్ ఆవరణంలో ఉన్న బ్లడ్ బ్యాంక్ యందు మంగళవారము "ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ పుట్టిన రోజు సందర్భముగా నంద్యాల జిల్లా అల్లుఅర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అయిన పి. ప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రవీంద్ర హై స్కూల్ కరస్పాండెంట్ ఎం జె ఎఫ్ ఎంజీవి రవీంద్రనాథ్ పాల్గొని మాట్లాడుతూ కరోనా సమయం నుండి రక్త నిల్వలు క్షీణ స్థాయికి వెళ్ళాయి. ఇటువంటి సమయంలో శిబిరంను ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో 50 మంది పైగా యువకులు అల్లుఅర్జున్ ఫ్యాన్స్ పాల్గొని రక్తాన్ని దానం చేయడము జరిగింది. తలసేమీయా చిన్నారులకు మరియు గర్భిణీ స్త్రీలకు ఉపయోగపడేలా చేసినందులకు ధన్యవాదములు తెలియజేశారు.రక్తం దానం చేయడము అంటే ప్రాణదానం చేయడమే అని ఈ కార్యక్రమంలో తెలియజేశారు.

# నెహ్రూనగర్ లో టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ.



**ఆంధ్ర ప్రగతి గోస్పాడు ఏప్రిల్ 08:**
తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అసలైన గుర్తింపు సభ్యత్వకార్డులేనని గ్రామ టిడిపి సీనియర్ నాయకులు తాడి రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నెహ్రూనగర్ గ్రామంలో టిడిపి గ్రామ పార్టీ ఇంచార్జ్ డివి కొండారెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వం కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దేశం నాయకులు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదులో రూ లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం,రూ 100 చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారికి రూ 5 లక్షల ప్రమాద బీమా, అలాగే టిడిపి సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజే అంత్యక్రియలకు రూ 10 వేలు అందించుతున్నారని తెలిపారు. దీంతోపాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం,ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ ఉమ్మారెడ్డి కొండారెడ్డి, తాడి రమణారెడ్డి, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి,తాడి పక్కీర రెడ్డి, తాడి వెంగళరెడ్డి,తాడి గాలిరెడ్డి, తాడి శ్రీనివాసరెడ్డి,తాడి పోలిరెడ్డి, తాడి రామిరెడ్డి, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువగా మనమిత్ర

## అందరి ఫోన్‌లలో ఇక వాట్సాప్ సేవలు



అమరావతి,ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి:: ాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రజలకు చేరువ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇంటింటికీ 'మనమిత్ర' కార్యక్రమాన్ని ఈ నెల 15 నుంచి అమలు చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. జిల్లా కలెక్టర్‌కు కార్యక్రమ పర్యవేక్షణ బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది. వాట్సప్ గవర్నెన్స్‌పై సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించనున్నారు. ప్రతి పౌరుడి ఫోన్‌లో 95523-00009 నంబర్‌ను సచివాలయ సిబ్బంది సేవ్ చేయనున్నారు. ప్రజలకు అవగాహన పెంచేలా ప్రత్యేక కరపత్రం, వీడియో సందేశాన్ని విడుదల చేసింది. తద్వారా ప్రతి ఒక్కరూ వాట్సప్ గవర్నెన్స్ ఉపయోగించుకునేలా ఐటీ-, రియల్ టైం గవర్నెన్స్ శాఖ ఏర్పాట్లను పూర్తి చేసింది.ప్రస్తుతం వాట్సప్ గవర్నెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 250కి పైగా సేవలందిస్తోంది. జూన్ నెలకు 500కు పైగా సేవలందించే దిశగా చర్యలు చేపట్టింది. తదుపరి దశలో 1000కిపైగా సేవల కల్పించాలన్నది ప్రభుత్వ అంతిమ లక్ష్యంగా అధికారులు స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా వాట్సప్ గవర్నెన్స్‌ను ఐటీ- శాఖ మంత్రి నారా లోకేశ్ అందుబాటు-లోకి తెచ్చారు. మనమిత్ర ఇప్పటికే ప్రజాభిమానం చూరగొంటుందని అధికారులు తెలిపారు. నిరక్షరాస్యుల కోసం వాయిస్ మెసేజ్ ద్వారా పనిచేసేలా ఏఐ ఆధారిత చాట్‌బాట్ ఏర్పాటు చేశారు. పౌరులందరూ తమ మొబైల్ ఫోనులో మనమిత్ర నంబరును సేవ్ చేసుకోవాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

---------------

# వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ ఉల్లంఘనే.

## -ముస్లింల అస్తిత్వాన్ని అస్థిరపరిచే కుట్ర. -పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎండి.రఫీ



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 08:**
దేశంలోని సుమారు 22 కోట్ల మంది ముస్లింల అస్తిత్వాన్ని అస్థిరపరిచేలా వక్ఫ్ సవరణ చట్టాన్ని కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదింపజేసుకుందని పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎండి.రఫీ అన్నారు. మంగళవారం ఆయన మాట్లా డుతూ, ఈ బిల్లుకు టీడీపీ, జనసేన మద్దతు పలకడం ద్వారా దేశంలోని ముస్లింల మేలును కాంక్షించబోమనే విషయాన్ని రుజువు చేశాయని విమర్శించారు. ముస్లిం ల ఆస్తులను కాజేసే కుట్రలో భాగంగానే ఈ చట్టం తెచ్చారని, మత విద్వేషాలు రెచ్చగొట్టడమే బీజేపీ ప్రధాన అజెండా అని ధ్వజమెత్తారు. ఈ చట్టం ముస్లింల షరియతు పూర్తి విరుద్ధమన్నారు. ముస్లిం ల అభివృద్ధికి దానం చేసిన స్థిర, చర ఆస్తులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆధీనంలో ఉంచుకోవాలని, తద్వారా వారిని అణచివేసే లక్ష్యంతోనే ఇలాంటి నల్ల చట్టం తీసుకువచ్చారన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 25, 26లను అపహాస్యం చేస్తూ ముస్లింలను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తున్నారన్నారు. అన్యాక్రాంతమైన లక్షలాది ఎకరాల భూములను తిరిగి స్వాధీనం చేసుకునేలా చట్టంలో ఎలాంటి మార్పు చేయలేదని, ఇది కేవలం బడాబాబులకు దోచిపెట్టడమేనని %ూ .వీ.ఙ%.రఫీ విమర్శించారు. ముస్లింలసామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలకు హాని తలపెట్టే ఎటువంటి చర్యలు చేపట్టకూడదని చెప్పారు. ఎన్ఆర్సీ బిల్లును సైతం రాష్ట్రంలో అమలు చేసేది లేదని అసెంబ్లీలో గత ప్రభుత్వం తీర్మానం చేసిందని ,పార్లమెంటు ఉభయ సభల్లో వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించడం ద్వారా దేశవ్యాప్తంగా మతసామర స్యాన్ని కాంక్షించే మేధావులు, లౌకికవాదులు గత ప్రభుత్వం ప్రశంసిస్తున్నారని చెప్పారు. ముస్లింలకు ఎటువంటి నష్టం జరగని వ్వనని ఇఫ్తార్ విందులో హామీ ఇచ్చి, రెండు రోజులు తిరగక ముందే వ సవరణ చట్టానికి చంద్రబాబు మద్దతు పలికారని, చెప్పిన మాటపై ఎప్పుడూ నిలబ డరనే విషయాన్ని మరోసారి రుజువు చేశారని దుయ్య బట్టారు. ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా రాష్ట్రంలో అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. టీడీపీలోని ముస్లిం నాయకులు ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసుకుని, వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, దీని కోసం పార్టీలకతీతంగా ఉద్యమించడానికి సిద్ధంగా ఉండాలని రఫీ పిలుపునిచ్చారు.

# అమరావతిలో చంద్రబాబు ఇంటి నిర్మాణం

## వెలగపూడిలో నేడు భూమి పూజ



అమరావతి,ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి:
రాష్ట్ర రాజధాని అమరావతిలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇంటి నిర్మాణం శంకుస్థాపనకు ముహూర్తం ఖరారు అయింది. బుధవారం ఉదయం శంకుస్థాపనలో భాగంగా భూమి పూజ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు పాల్గొనున్నారు. వెలగపూడి సచివాలయం వెనుక ఈ9 రహదారి పక్కనే ఈ ఇంటి నిర్మాణం చేపట్టనున్నారు.తన ఇంటి నిర్మాణం ద్వారా రాజధాని అమరావతికి ఒక భరోసా, నమ్మకంగా ఉండాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. అందులోభాగంగా ఇటీవల అమరావతిలో ఐదు ఎకరాల స్థలాన్ని సీఎం చంద్రబాబు నాయుడు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు భూమి పూజ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబానికి పట్టు- వస్త్రాలు సమర్పించాలని గ్రామస్తులు నిర్ణయించారు. రాజధాని ఉద్యమ సమయంలో తమకు నారా భువనేశ్వరి ధైర్యం చెప్పారని గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు. అలాగే అదే సమయంలో ఆమె తన గాజులను దానంగా అందజేశారని రైతులు వివరించారు. ఆ కుటు-ంబానికి తమ గ్రామం ఎంత ఇచ్చినా తక్కువేనని.. ఉడతా భక్తి కింద ఆ దంపతులకు పట్టు- వస్త్రాలు సమర్పిస్తామని వారు పేర్కొన్నారు. 2500 గజాల్లో రాజధాని ఇంటి నిర్మాణాన్ని సీఎం చంద్రబాబు చేపట్టనున్న సంగతి తెలిసిందే. కార్యాలయం, నివాసంలోపాటు కారు పార్కింగ్ తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని సీఎం చంద్రబాబు ఈ ఇంటి నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఇంకోవైపు.. ఈ నిర్మాణ స్థలాన్ని ఇటీ-వల నారా భువనేశ్వరి సైతం పరిశీలించిన విషయం విదితమే. గతంలో 2019 ఎన్నికలకు ముందు రాజధాని అమరావతికి మద్దతుగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ తాడేపల్లిలో ఇంటిని సైతం నిర్మించుకున్నారని ఆ పార్టీ నేతలు ఆర్కే రోజు, పేర్ని నాని తదితరులు ప్రకటించారు. రాజధాని అమరావతికి మద్దతుగా ఆయన ఈ నిర్మాణాన్ని చేపట్టారని వివరించారు. అలా ఆ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను ఆ పార్టీ గెలిచుకొంది. దీంతో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ కొద్ది రోజులకే రాష్ట్రానికి మూడు రాజధానులంటూ వైఎస్ జగన్ కీలక ప్రకటన చేశారు. దీంతో రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులు ఉద్యమం చేపట్టారు. ఆ ఉద్యమం వందల రోజుల పాటు- కొనసాగింది. ఇక 2024లో ఎన్నికల్లో జరిగాయి. ఈ ఎన్నికల్లో కూటమిలోని పార్టీలు మొత్తం 164 స్థానాలకు -కై-వసం చేసుకున్నాయి. అనంతరం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఆ తర్వాత రాజధాని అమరావతి పనులు ఊపందుకున్నా సంగతి తెలిసిందే.

# వల్లభనేని వంశీకి మరోమారు రిమాండ్ పొడిగింపు

## 22వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు



విజయవాడఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి:
సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీమోహన్‌కు న్యాయస్థానం మరోసారి రిమాండ్ పొడిగించింది అతని కస్టడీ ముగియడంతో మంగళవారం పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. విచారణ జరిపిన కోర్టు ఈనెల 22వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసుతో పాటు టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో ఇంకా అరెస్టు కావలసిన ప్రధాన నిందితుల్లో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ముఖ్య అనుచరుడు కొమ్మా కోటేశ్వరరావు అలియాస్ కోట్లు ఒకరు. అతడితోపాటు మరి కొంతమంది విదేశాల్లో ఉన్నారని పోలీసులకు సమాచారం అందింది.ఈ కేసులో మొత్తం 12 మంది నిందితులు ఉండగా.. వంశీ, వెలినేని శివరామకృష్ణ ప్రసాద్, గంటా వీర్రాజు, నిమ్మ చలపతి, వేల్పూరు వంశీబాబులను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వాళ్లంతా విజయవాడలోని జిల్లా జైల్లో ఉన్నారు. ఏ-5గా ఉన్న ఓలుపల్లి మోహన రంగారావు అలియాస్ రంగాను గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి వ్యవహారంలో సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. అతడిని కిడ్నాప్ కేసులో పీటీ వారెంటుపై కోర్టులో హాజరుపరచడానికి పోలీసులు రంగం సిద్ధం చేశారు. ఈ కేసులో రంగాతోపాటు కోట్లుదీ సమాన పాత్ర. సత్యవర్ధన్‌కు సంబంధించిన మొత్తం సమాచారాన్ని కోట్లే సేకరించి రంగాతో పంచుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వంశీని అరెస్టు చేసిన మరుక్షణమే ఇద్దరూ ఊరు దాటేశారు. రంగా ఇటీవల ఏలూరులో సీఐడీ బృందానికి దొరికిపోయాడు. మిగతా ఆరుగురిలో విశాఖకు చెందిన ఇద్దరు నిందితులు శ్రీకాకుళం వైపు పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. నేపాల్లో తలదాచుకున్న కోట్లు-, మరో ముగ్గురు.. అక్కడి నుంచే సన్నిహితులకు ఫోన్ చేసి కేసు విషయాలను, పోలీసుల కదలికలను తెలుసుకుంటున్నట్లు సమాచారం. పక్కా వివరాలు అందగానే అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

# తిరుపతిలో హైపర్ మాల్స్ ఏర్పాటు

**ముందుకు వచ్చిన లూలు, హయత్ సంస్థలు**

**మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి**




తిరుపతి,ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి: అతి త్వరలో తిరుపతిలో లూలు మాల్, హయత్ మాల్స్ రానున్నట్లు రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో కన్నా మిన్నగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నామని, తిరుపతిలో దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న శెట్టిపల్లి సమీక్ష సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి చొరవతో రెవెన్యూ, మున్సిపల్ శాఖ మంత్రులు, సిసిఎల్ఎ, జిల్లా కలెక్టర్ జెసి మున్సిపల్ కమిషనర్లతో, సమీక్ష నిర్వహించి మోడల్ టౌన్షిప్ గా రూపుదిద్దుకునేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే శ్రీ సిటీ నందు రెండవ దఫా భూ కేటాయింపు 2500 ఎకరాలకు కలెక్టర్, జేసి కృషి చేస్తున్నారని, పలు పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా తీర్చి దిద్దుతున్నట్లు- ఆయన పేర్కొన్నారు. ఇక ఒబెరాయ్ హోటల్ ఏర్పాటు-కు ప్రత్యామ్నాయ భూమి కేటాయింపు చేస్తున్నామని, కూటమి ప్రభుత్వం టూరిజం ఒక పరిశ్రమగా గుర్తించి అభివృద్ధికి చర్యలు తీసుకుంటు-న్నట్లు- ఆయన తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రోగ్రెసివ్, ప్రో యాక్టివ్ గవర్నమెంట్ గా పనిచేస్తున్నట్లు- ఆయన చెప్పుకొచ్చారు. అలాగే తిరుపతి నందు టిడిఆర్ బాండ్లపై చర్యలు తీసుకుంటామని, తిరుపతి జిల్లా పర్యాటక హబ్ గా ఎదిగేందుకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అలాగే తిరుపతి టూరిజం హబ్ గా చేసేందుకు ముఖ్యమంత్రి పూర్తి సహకారం ఉంటుందని.. అలాగే పులికాట్ ముఖ ద్వార పూడికతీతకు 100 కోట్ల రూపాయల నిధులతో పనులు చేపట్టేందుకు కట్టు-బడి ఉన్నట్లు- ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో తిరుపతి జిల్లాలో 34 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అందుబాటులోకి రానున్నదని ఆయన అన్నారు.అలాగే జర్నలిస్టులకు స్థలాల కేటాయింపు త్వరలో ఇస్తామని ఆయన అన్నారు. రానున్న వేసవికి తిరుపతి జిల్లాలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రణాళికలు సిద్ధం చేయబోతున్నట్లు- ఆయన తెలిపారు.

# దేశంలో ఎస్సీ,ఎస్టీ,బిసిల పట్ల వివక్ష

**పూలే విగ్రహ ఏర్పాటులై 11లోగా ప్రకటన చేయాలి -ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ కవిత డిమాండ్**



హైదరాబాద్ ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి:దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల జరుగుతున్న వివక్షను అడ్డుకోవాల్సి ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీసీల హక్కుల కోసం ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన దీక్షలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇది ప్రజాస్వామ్య దేశమా?
అనే ప్రశ్నలను ఆమె సంధించారు. శ్రీరామనవమి సందర్భంగా రాజస్థాన్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే టికారాం జుల్లి రామాలయాన్ని దర్శించుకెళ్తే, ఆలయం మైలపడిందని అభిప్రాయపడుతూ సంప్రోక్షణ చేపట్టిన దళిత వ్యతిరేక వర్గాల చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దౌర్భాగ్యమైన ఘటనలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్నాయంటే, ప్రజాస్వామ్యం, సమానత్వం, సోదరభావం అన్నది కేవలం మాటలకే పరిమితమవుతోందని ఆమె వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవానికి దేశపు గౌరవనీయ రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రపతి గిరిజన మహిళ అయితే ఏమి? ఆమెను ఆహ్వానించకపోవడం బీజేపీ ప్రభుత్వం ఎస్టీ సామాజిక వర్గం పట్ల తీసుకున్న దారుణ వైఖరని పేర్కొన్నారు. బీసీలకు కూడా ఈ దేశంలో ఇప్పటికీ అనేక అవమానాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. ధర్నాలు ఎందుకు చేస్తున్నాం? అని కొంతమంది అడుగుతున్నారని, బీసీ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నా ఆవేశం, ఆవేదన ఇవి. రాజకీయ అవసరం కాదు, ఇది హక్కుల పోరాటం అని స్పష్టం చేశారు. ఈబ్ల్యూఎస్ అమలుతో 50శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తేసిన నేపథ్యంలో, కోర్టులు రిజర్వేషన్‌ను అడ్డుకునే అవకాశమే లేదని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు అర్హతకు తగ్గ రిజర్వేషన్లు ఇవ్వాలంటే ఇది సరైన సమయమని పేర్కొన్నారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం పెట్టాలని తాము కోరుతున్నామని, ఇందుకోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని అన్నారు. ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని, అనుముల ఇంటెలిజెన్స్ అని, ఇది రాష్ట్రానికి ప్రమాదమని కల్వకుంట్ల కవిత అన్నారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుకై కవిత మంగళవారం ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాస్తవానికి అనుముల ఇంటెలిజెన్స్‌తోనే రాష్ట్రానికి ప్రమాదమని వ్యాఖ్యానించారు. ఇది రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని కవిత అన్నారు. ఇది పక్కకు జరిగితే తప్ప రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదని చెప్పారు. ప్రజలను మోసం చేయడమే అనుముల పని అని విమర్శించారు. అనుముల ఇంటెలిజెన్స్‌ను వాడి కులగణనను తప్పుదోవ పట్టించారని, బీసీకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. సర్వే వివరాలను అసెంబ్లీలో పెట్టకుండా అధ్యయనం చేసిన తర్వాత రిజర్వేషన్ ఇస్తారట అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ ధైర్యం ఎందుకు లేదని కవిత ప్రశ్నించారు. 2011లో యూపీఏ హయాంలో దేశంలో కులగణన చేసినా ఇప్పటికీ ఆ వివరాలు వెల్లడించలేదని




అన్నారు. ఆ వివరాలను వెల్లడించేలా కేంద్రంపై ఒత్తిడి చేయాలని, అందుకు తాము కూడా కలిసి వస్తామని చెప్పారు. అదేవిధంగా కాంగ్రెస్ నేతలలాగా తాము ఢిల్లీలో దొంగ దీక్షలు చేయబోమని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిరవధికంగా దీక్షకు కూర్చుంటామని అన్నారు. చట్టసభలు బిల్లులను ఆమోదించి నాలుగు వారాలైందని, ప్రస్తుతం ఆ బిల్లుల స్థితి ఏమిటో ప్రభుత్వం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఆ బిల్లులు గవర్నర్ వద్దనే పెండింగ్‌లో ఉన్నాయా.. లేదంటే రాష్ట్రపతికి పంపించారా..? అని నిలదీశారు. బిల్లుల ఆమోదం తర్వాత అన్ని పార్టీలను ప్రధాని వద్దకు తీసుకెళ్తామని సీఎం అన్నారని, కానీ ఇప్పటివరకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లలేదని అరోపించారు. బీజేపీతో రేవంత్‌రెడ్డికి లాలూచీ ఉన్నదని, బీజేపీని కాపాడటం కోసమే కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం లేదని ఆరోపణలు చేశారు.అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడానికి బదులు కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో తుఫేల్ ధర్నా చేశారని, ఆ ధర్నాకు రాహుల్ గాంధీ వస్తారని ఊదరగొట్టారని, కానీ చివరికి ఆయన రాలేదని కవిత చెప్పారు. ఢిల్లీలో కూడా ముఖ్యమంత్రి తెలుగులో మాట్లాడారని, ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తేవాలంటే వాళ్లకు అర్థమయ్యే భాషలో చెప్పాలని అన్నారు. రేవంత్ సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే కులగణన నివేదికను అసెంబ్లీలో పెట్టాలని,ఏప్రిల్ 11లోగా పూలే విగ్రహం ఏర్పాటు-పై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

## కెటిఆర్ అరెస్ట్ కాకుండా రేవంత్ అడ్డుపుల్ల

### కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణ



హైదరాబాదఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జైలుకు వెళ్లకుండా సీఎం రేవంత్‌రెడ్డే కాపాడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఇంతకాలం అయినా కేసులు పెట్టి ఎందుకు విచారించడం లేదో అర్థం చేసుకోవచ్చున్నారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు.కేటీఆర్, రేవంత్ ఏకమై భాజపాను దెబ్బతీసేందుకు మళ్లీ కుట్రలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన పై చెన్నైలో జరిగిన సమావేశానికి కేటీఆర్, రేవంత్ రెడ్డి కలిసే వెళ్లారు. హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే సమావేశానికీ ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నారు. ఆ ఇద్దరూ కలిసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, భారాస ఎంపీలతో ఓటు వేయించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఇద్దరూ కలిసే మజ్లిస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు సిద్ధమయ్యారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్‌ను కాపాడేందుకే కేటీఆర్ భారాస అభ్యర్థిని బరిలోకి దించలేదు. తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్ బుద్ధి మారలేదు. హెచ్‌సీయూ భూములపై సీబీఐ విచారణకు సిద్ధమా? భూదందా, అవినీతిపరులపై ఉక్కుపాదం మోపే మోదీ సర్కార్ కేంద్రంలో ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు.

-----

## భూ కబ్జాలు నిరూపిస్తే రాజీనామా చేస్తా

### బిఆర్ఎస్‌కు కడియం శ్రీహరి సవాల్



జనగామ,ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి: భూ కబ్జాలు నిరూపిస్తే రాజీనామా చేస్తానని బిఆర్ఎస్‌కు కడియం శ్రీహరి సవాల్ విసిరారు. తనపై వచ్చిన భూకబ్జా ఆరోపణలను స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తిప్పికొట్టారు. బిఆర్ఎస్ నేతలు చేస్తున్న కుట్రలుగా అభివర్ణించారు. భూ కబ్జాలను నిరూపించాలని సవాల్ చేశారు. దేవునూరు గుట్టలను ఆక్రమిస్తున్నారంటూ భారాస నేతలు చేసిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. దీనిపై ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదు. 2వేల ఎకరాలు కబ్జా చేశానంటూ ఎలాంటి ఆధారాలు లేకుండా దుష్ప్రచారం చేస్తున్నారు. బినామీలకు భూములు అప్పగించేందుకు యత్నిస్తున్నానంటూ తప్పుడు ప్రచారం జరుగుతోంది. నేను కబ్జా చేసినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజయ్య ఇంట్లో గులాంగా పనిచేస్తా. ఆరోపణలు నిరూపించలేకపోతే వారు నాకు గులాంగా ఉంటారా? తప్పుడు ఆరోపణలపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటా అని కడియం శ్రీహరి అన్నారు. తన విమర్శలను తట్టుకోలేక ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరేమిటో ప్రజలకు బాగా తెలుసుని అన్నారు.

## ఆర్టీసీ బస్సు బోల్తా: ఐదుగురికి గాయాలు



హనుమకొండ,ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి:హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం చింతగట్టు రింగురోడ్డు వద్ద ఓ ఆర్టీసీ బస్సు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడగా, మరో 15 మందికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. బస్సు ఒంగోలు నుంచి ఆదిలాబాద్ వెళ్తుండగా మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటలకు ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.

## మహావీర్ జయంతి

### 10న మాంసం దుకాణాల బంద్



హైదరాబాద్,ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి: మహావీర్ జయంతి సందర్భంగా ఈ నెల 10న గ్రేటర్‌లోని మాంసం విక్రయాలు జరుపకుండా, దుకాణాలు మూసి వేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పేర్కొంది. ఈమేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబరిది ఆదేశాలు జారీ చేశారు. మటన్, బీఫ్ తదితర మాంసం విక్రయ దుకాణాలు, కబేళాలు మూసి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ట్రై పోలీస్ కమిషనర్లకూ సమాచారం అందించారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అచ్చంపేట ఎస్‌బిఐలో భారీ అవినీతి

### రైతుల ఖాతాల నుంచి కోటిన్నర కాజేసిన ఉద్యోగి

### పోలీసులకు ఫిర్యాదుతో ఉద్యోగి సస్పెన్షన్

**అచ్చంపేట,**ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి: నాగర్ కర్నూల్ జిల్లాలో ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ చేతివాటం వెలుగుచూసింది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం కేంద్రంలోని ఎస్ బిఐ ఉద్యోగి బాగోతం వెలుగులోకి వచ్చింది. 45 మంది రైతుల ఖాతాల నుంచి కోటిన్నర రూపాయలను బ్యాంకు ఉద్యోగి కిరణ్ తన ఖాతాకు మళ్లించాడు. దీంతో రైతులు తమ ఖాతాల నుంచి డబ్బులు మాయం కావడంతో బ్యాంకు మేనేజర్ కు సమాచారం ఇవ్వడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బ్యాంకు ఉన్నతాధికారుల కిరణ్‌ను సస్పెండ్ చేశారు. రైతుల నిలదీతతో డబ్బులు తిరిగి జమ చేస్తామని బ్యాంకు మేనేజర్ హామీ ఇచ్చాడు. చేతివాటం ప్రదర్శించి కోట్లు కొల్లగొట్టిన ఎస్బీఐ బ్యాంకు ఉద్యోగి కిరణ్, బ్యాంకు ఖాతాదారులైన 45 మంది రైతుల సొమ్ము కోటిన్నర తన ఖాతాలోకి మళ్లించుకున్నాడు. తమ ఖాతాల్లోని డబ్బు మాయం అవడంపై రైతులు బ్యాంకు మేనేజర్ ను నిలదీశారు. ఏవో కారణాలు చెప్తూ.. నేడు, రేపు అంటూ తప్పును కప్పిపుచ్చేందుకు బ్యాంకు మేనేజర్ ప్రయత్నం చేశాడు. రైతులు నిలదీయడంతో త్వరలోనే డబ్బులు ఖాతాలో జమ చేస్తానని బ్యాంకు మేనేజర్ హామీ ఇచ్చాడు. రోజులు గడుస్తుండడంతో ఆందోళనకు గురైన ఖాతాదారులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలిపారు. రైతుల సొమ్ము కోటిన్నర తన ఖాతాలోకి మళ్లించుకున్న ఉద్యోగి కిరణ్ ను అధికారులు సస్పెండ్ చేశారు.

---------

## మియాపూర్‌లో లారీ బీభత్సం

### పోలీసులపైకి దూసుకొచ్చిన లారీ ప్రమాదంలో హోంగార్డు మృతి

హైదరాబాద్ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి:మియాపూర్ (ఃఉాశూషస) మెట్రో స్టేషన్ వద్ద లారీ బీభత్సం సృష్టించింది. విధుల్లో ఉన్న ముగ్గురు ట్రాఫిక్ కానిస్టేబుళ్లపైకి లారీ దూసుకెళ్లింది. దీంతో ఒకరు మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్లు సింహాచలం, రాజవర్ధన్, విజేందర్ సోమవారం రాత్రి 11 గంటల సమయంలో మెట్రో స్టేషన్ పిల్లర్ నంబర్ 600 వద్ద విధులు నిర్వహిస్తున్నారు. నో ఎంట్రీ వాహనాలను నియంత్రిస్తున్నారు. అదే సమయంలో కూకట్‌పల్లి భరత్ నగర్‌లో బియ్యం బస్తాలను అన్‌లోడ్ చేసిన ఓ లారీ.. మియాపూర్ వైపు అతివేగంగా వచ్చి ట్రాఫిక్ బూత్‌ను ఢీకొట్టింది. దీంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై పడింది. దీంతో హోంగార్డు మృతి చెందాడు. లారీ దూసుకు రావడంతో ట్రాఫిక్ విధుల్లో ఉన్న రాజవర్ధన్, వికేందర్, సింహాచలం తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం వీరిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సింహాచలం మృతి చెందాడు. మరో ఇద్దరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

హైదరాబాద్,ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి:తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి.. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఉందని తెలిపింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం మధ్య ట్రోపోఆవరణం వరకు విస్తరించి ఉందని, ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉత్తర వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. తర్వాత దిశను మార్చుకొని ఉత్తర-ఈశాన్య దిశగా తిరిగి.. రాగల 24గంటల్లో మధ్య బంగాళాఖాతంలో క్రమంగా బలహీనంగా పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఈ క్రమంలో మంగళవారం ములుగు, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. 11న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేటతో పాటు- పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని తెలిపింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## పులివెందుల టీడీపీలో బయటపడ్డ విభేదాలు!

**బీటెక్ రవి, రాంగోపాల్ రెడ్డి మధ్య ఆధిపత్య పోరు**

**మంత్రి సవిత ఆధ్వర్యంలో పులివెందులలో విస్తృతస్థాయి సమావేశం**

**సవిత సమక్షంలో బాహాబాహీకి దిగిన ఇరు వర్గాలు**



ఏప్రిల్ 08ఆంధ్ర ప్రగతి:
వైసీపీ అధినేత జగన్ ఇలాకా పులివెందులలో టీడీపీలో వర్గ విభేదాలు బయటపడ్డాయి. పులివెందుల పార్టీ ఇన్చార్జ్ బీటెక్ రవి, టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మధ్య చాలా కాలంగా ఆధిపత్య పోరు నడుస్తోంది. ఈ క్రమంలో ఈరోజు పులివెందులలో జరిగిన టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఇరువర్గాలకు చెందిన వారు బాహాబాహీకి దిగారు.
ఈ సమావేశం జిల్లా ఇన్చార్జ్, మంత్రి సవిత ఆధ్వర్యంలో జరిగింది. ఆమె సమక్షంలోనే ఇరు వర్గాలు గొడవకు దిగాయి. వేదికపై రాంగోపాల్ రెడ్డి ఉండకూడదని, వేదిక దిగిపోవాలని బీటెక్ రవి వర్గీయులు నినాదాలు చేశారు. దీంతో, రాంగోపాల్ రెడ్డి వర్గీయులు కూడా పోటీపోటీగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలకు సర్ది చెప్పారు. అనంతరం విస్తృతస్థాయి సమావేశం సజావుగా కొనసాగింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఐసీసీ ప్రతిష్టాత్మక అవార్డుకు శ్రేయస్ అయ్యర్ నామినేట్




ప్రస్తుతం శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్‌లో ఆడుతున్నాడు. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ గా ఉన్నాడు. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో జట్టు ప్రదర్శన చాలా బాగుంది. పంజాబ్ కింగ్స్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో టాప్ 4లో ఉంది. ఇంతలో ఐసీసీ శ్రేయస్ అయ్యర్ పేరును ఒక ప్రతిష్టాత్మక అవార్డుకు నామినేట్ చేసింది. ఈ అవార్డు కోసం శ్రేయస్ అయ్యర్ మరో ఇద్దరు గొప్ప ఆటగాళ్లతో పోటీ పడుతున్నాడు. అత్యుత్తమ ఆటగాడిగా పరిగణించబడే ప్లేయర్ కు ఈ గౌరవం దక్కుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో శ్రేయస్ అయ్యర్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి టీమిండియా విజయం కీలకపాత్ర పోషించాడు. మిడిల్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేస్తూ శ్రేయర్ అయ్యర్ చాలా పరుగులు చేసి జట్టును బలమైన స్థితిలో ఉంచాడు. ఈ టోర్నమెంట్‌లో మార్చి నెలలో శ్రేయస్ అయ్యర్ మొత్తం 172 పరుగులు చేశాడు. శ్రేయస్ అయ్యర్ భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ గా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ సగటు 57.33 కాగా.. అతను 77.47 స్ట్రైక్ రేట్ తో పరుగులు చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. టోర్నమెంట్ అంతటా అపజయం లేకుండా నిలిచింది. ఈ విజయంలో శ్రేయస్ అయ్యర్ పాత్ర చాలా ఉంది. ఈ అద్భుతమైన ప్రదర్శన కారణంగా ఐసీసీ శ్రేయస్ అయ్యర్ ను మార్చి నెలలో ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ చేసింది. శ్రేయస్ తో పాటు న్యూజిలాండ్ కు చెందిన జేకబ్ డఫీ, రచిన్ రవీంద్ర కూడా నామినేట్ అయ్యారు. మరో వైపు మహిళల విభాగంలో ఈ అవార్డు కోసం చేతన ప్రసాద్(అమెరికా), జార్జియా వాల్(ఆస్ట్రేలియా), అన్నాబెల్ సదర్‌ల్యాండ్(ఆస్ట్రేలియా) పోటీ పడుతున్నారు.శ్రేయస్ అయ్యర్‌తో పాటు మార్చి నెలకు ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు న్యూజిలాండ్ కు చెందిన ఇద్దరు ఆటగాళ్లను కూడా ఐసీసీ నామినేట్ చేసింది. మొదటి స్థానంలో రచిన్ రవీంద్ర ఉన్నాడు. రచిన్ రవీంద్ర ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శనను ప్రదర్శించాడు. తన జట్టును ఫైనల్స్ కు తీసుకెళ్లడంతో కీలక పాత్ర పోషించాడు. రచిన్ రవీంద్ర 50.33 సగటుతో, 106.33 స్ట్రైక్ రేట్ తో 151 పరుగులు చేశాడు. రచిన్ రవీంద్ర 3 వికెట్లు కూడా తీసుకున్నాడు.మరో ఆటగాడు జేకబ్ డఫీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడలేదు కానీ పాకిస్థాన్ తో జరిగిన టీ20 సిరీస్ లో అద్భుతంగా బౌలింగ్ చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత పాకిస్థాన్ జట్టు న్యూజిలాండ్ లో పర్యటించింది. రెండు జట్ల మధ్య 5 టీ20 మ్యాచ్ ల సిరీస్ జరిగింది. ఈ సిరీస్ ను న్యూజిలాండ్ 4-1 తేడాతో గెలుచుకుంది. ఈ సిరీస్ లో జేకబ్ డఫీ 13 వికెట్లు పడగొట్టి పాకిస్థాన్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. తన అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో జేకబ్ డఫీ ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ లో నంబర్ 1 బౌలర్ అయ్యాడు. ఇప్పుడు ఈ ముగ్గురు ఆటగాళ్లలో శ్రేయస్ అయ్యర్, రచిన్ రవీంద్ర, జేకబ్ డఫీలలో ఒకరిని ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు వరించనుంది. ఐసీసీ ఓటింగ్ అకాడమీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు తమ ఓట్ల ద్వారా విజేతలను నిర్ణయిస్తారు. విజేతల పేర్లు వచ్చే వారం ప్రకటిస్తారు.




## పాటీదార్‌పై గావస్కర్ ప్రశంసలు

2025 ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇప్పటివరకు ఆడిన నాలుగింట్లో మూడో విజయం నమోదు చేసుకుంది. కొత్త కెప్టెన్ రజత్ పాటీదార్ నాయకత్వంలో ఆర్సీబీ అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. ఈ క్రమంలో టీమ్ఇండియా లెజెండరీ సునీల్ గావస్కర్ ఆర్సీబీ కెప్టెన్ పాటీదార్‌పై ప్రశంసలు కురిపించాడు. మైదానంలో అతడు ప్రశాంతంగా జట్టును నడిపించడం ఆర్సీబీ విజయాలకు ఓ కారణమని అభిప్రాయపడ్డాడు.'ఓ కెప్టెన్‌గా పాటీదార్‌కు జట్టులో పూర్తి స్వేచ్ఛ ఉంది. ఆ జట్టు 17ఏళ్లుగా టైటిల్ సాధించలేకపోయింది. అయితే మ్యాచ్‌లు గెలవాలంటే ఏం చేయాలో వాళ్లకు ఇప్పుడు అర్థం అయ్యింది. ప్రశాంతంగా ఉండే కెప్టెన్‌తోపాటు టీమ్‌లోని మిగతా సభ్యులు కూడా తమ అనుభవంతో జట్టును ముందుకు నడిపిస్తున్నారు' అని ఓ స్పోర్ట్స్ పాడ్‌కాస్ట్‌లో గావస్కర్ పేర్కొన్నాడు. కాగా, ఈ సీజన్‌లో తొలి మ్యాచ్‌లో కోల్‌కతాపై విజయం సాధించిన ఆర్సీబీ, తర్వాత చెన్నైని చెపాక్‌లో చిత్తు చేసింది. 17ఏళ్ల తర్వాత చెన్నైని తమ సొంతగడ్డపై ఆర్సీబీ ఓడించడం విశేషం. ఆ తర్వాత హోం గ్రౌండ్‌లో గుజరాత్‌తో ఓటమి ఎదురైనా, తాజాగా వాంఖడే వేదికగా ముంబయిపై విజయంతో మళ్లీ గెలుపు బాట పట్టింది. అయితే వాంఖడేలో ముంబయిపై ఆర్సీబీ నెగ్గడం గత ఆరు మ్యాచ్‌ల తర్వాత ఇదే తొలిసారి.

# ట్రంప్ దెబ్బకు షేర్స్‌క్రాష్

**ట్రంప్ టారిఫ్‌లతో ఆర్థిక మాంద్యం భయాలు**

**గ్లోబల్ మార్కెట్లు భారీ పతనం**

**ఒక్కరోజే 2,227 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్**

**ఇన్వెస్టర్ల సంపద రూ.14 లక్షల కోట్లు ఆవిరి**



అమెరికా, చైనాల మధ్య రగిలిన సుంకాల సమరం ప్రపంచ స్టాక్ మార్కెట్లను గడగడలాడించింది. ట్రంప్ ప్రతీకార సుంకాలు విధిస్తే చైనా తామేమి తక్కువ కాదంటూ అదనపు సుంకాలు విధించడంతో వాణిజ్య భయాలు మరింత తీవ్రమయ్యాయి. దీంతో ద్రవ్యోల్బణం ముంచుకొస్తుందన్న భయం మదుపరులలో చుట్టుముట్టింది. దీంతో వారు అమ్మకాలకు సిద్ధపడ్డారు. ఇది సునామీలా మారి మార్కెట్లను కుప్పకూల్చింది. బిఎస్ఇ ఒక్కరోజే 2,227 పాయింట్లు తగ్గింది. రూ.14లక్షల కోట్ల మదుపరుల సంపద ఆవిరి అయింది. జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా,హాంకాంగ్ మార్కెట్లు దారుణంగా పతనమయ్యాయి.ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లతో ప్రపంచ మార్కెట్లు గజగజ వణుకుతున్నాయి. వాణిజ్య యుద్ధం ఆందోళనలు, యుఎస్‌లో మాంద్యం భయాల కారణంగా భారత్‌తో పాటు గ్లోబల్ మార్కెట్లు అతలాకుతలమయ్యాయి. భారత స్టాక్‌మార్కెట్లు ఈ సంవత్సరం రెండో అతిపెద్ద పతనాన్ని చవిచూశాయి. సోమవారం ఒక్క రోజే ఇన్వెస్టర్ల సంపద రూ.14 లక్షల కోట్లు తుడిచిపెట్టుకుపోయింది. మార్కెట్లు ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే సెన్సెక్స్ ఏకంగా 3,000 పాయింట్లకు పైగా పడిపోయింది. అయితే ఆఖరి సమయంలో కోలుకుని 2,227 (2.95 శాతం) నష్టంతో 73,137 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ కూడా అత్యధికంగా 743 పాయింట్లు (3.24 శాతం) నష్టపోయి 22,162 పాయింట్ల వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లోని 30 స్టాక్‌లలో 29 స్టాక్‌లు క్షీణించాయి. టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎల్ అండ్ టి షేర్లు 7 శాతం వరకు పడిపోయాయి. రంగాల వారీగా సూచీలలో నిఫ్టీ మెటల్ అత్యధికంగా 6.75 శాతం పడిపోయింది. రియాల్టీ 5.69 శాతం క్షీణించింది. ఆటో, ఫార్మా, ప్రభుత్వ రంగ బ్యాంకులు, చమురు, గ్యాస్, ఐటి రంగాలు 4 శాతం క్షీణించాయి. ఏప్రిల్ 2 నుండి ముడి చమురు ధర 12.11 శాతం తగ్గింది. సోమవారం బ్రెంట్ ముడి చమురు 4 శాతం తగ్గి 64 డాలర్ల కంటే దిగువకు పడిపోయింది. ఇది గత 4 సంవత్సరాలలో అత్యల్ప స్థాయి కావడం గమనార్హం. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ) మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1,850 పాయింట్లు (4.60 తగ్గి 38,630 స్థాయికి చేరుకుంది. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2,860 పాయింట్లు (6.20 శాతం) తగ్గి 42,999.82 వద్ద ట్రేడయింది. స్టాక్ మార్కెట్లో అమ్మకాల కారణంగా పెట్టుబడిదారుల సంపద సుమారు రూ.14 లక్షల కోట్లు తగ్గింది. ఏప్రిల్ 4 శుక్రవారం బిఎస్ఇలో లిస్ట్ అయిన కంపెనీల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.403.34 లక్షల కోట్లుగా ఉంది. సోమవారం మార్కెట్ ముగిసిన తర్వాత ఇది దాదాపు రూ.389.25 లక్షల కోట్లకు తగ్గింది.







# పంజాబ్‌కు మూడో విజయం

ఐపిఎల్‌లో భాగంగా మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 18 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ సీజన్‌లో పంజాబ్‌కు ఇది మూడో గెలుపు కావడం విశేషం. ఇక చెన్నై ఆడిన ఐదు మ్యాచుల్లో నాలుగింటిలో పరాజయం చవిచూసింది. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య 42 బంతుల్లోనే 9 సిక్సర్లు, ఏడు ఫోర్లతో 103 పరుగులు చేశాడు. మిగతా వారిలో శశాంక్ సింగ్ 36 బంతుల్లో 52 (నాటౌట్), మార్కో జాన్సన్ 19 బంతుల్లో 34 (నాటౌట్) రాణించారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన చెన్నై నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 201 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. ఓపెనర్లు రచిన్ రవీంద్ర (36), డెవాన్ కాన్వే (69) రాణించినా ఫలితం లేకుండా పోయింది.

## ప్రియాన్ష్ ఆర్య మెరుపు సెంచరీ...

యువ ఆటగాడు ప్రియాన్ష్ ఆర్య మెరుపు శతకం బాదడంతో చెన్నై సూపర్ కింగ్స్ తో మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ భారీ స్కోరు నమోదు చేసింది. ఛండీగఢ్ లో జరుగుతున్న ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 219 పరుగులు చేసింది.
పంజాబ్ ఇన్నింగ్స్ లో ప్రియాన్ష్ ఆర్య బ్యాటింగే హైలైట్ అని చెప్పాలి. ఓవైపు వికెట్లు పడుతున్నా ఈ యంగ్ డైనమైట్ వీరబాదుడు బాదాడు. ఓపెనర్ గా వచ్చిన ప్రియాన్ష్ కేవలం 42 బంతుల్లోనే 103 పరుగులు చేశాడు. అతడి స్కోరులో 7 ఫోర్లు,9 సిక్సులు ఉన్నాయంటే చెన్నై బౌలర్లను ఎలా చీల్చిచెండాడో అర్థం చేసుకోవచ్చు. పంజాబ్ జట్టు 83 పరుగులకే 5 వికెట్లు కోల్పోయినా... ప్రియాన్ష్, శశాంక్ సింగ్ దూకుడైన బ్యాటింగ్ తో భారీ స్కోరు దిశగా నడిపించారు. శశాంక్ సింగ్ 36 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులతో 52 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. ప్రియాన్ష్ ఆర్య ఆరో వికెట్ రూపంలో అవుట్ కాగా... ఆల్ రౌండర్ మార్కో యన్సెన్ వస్తూనే పరుగుల మోత మోగించాడు. యన్సెన్ 19 బంతుల్లో 2 ఫోర్లు, సిక్సులతో అజేయంగా 34 పరుగులు చేశాడు. పంజాబ్ ఇన్నింగ్స్ లో ఓపెనర్ ప్రభ్ సిమ్రన్ (0), కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ (9), మార్కస్ స్టొయినిస్ (4), నేహాల్ వధేరా (9), గ్లెన్ మ్యాక్స్ వెల్ (1) వంటి కీలక ఆటగాళ్లు విఫలమైనా గానీ, పంజాబ్ కింగ్స్ కు ఇంత స్కోరు వచ్చిందంటే ప్రియాన్ష్ ఆర్య సంచలన బ్యాటింగే కారణం.
చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 2, రవిచంద్రన్ అశ్విన్ 2, ముఖేశ్ చౌదరి 1, నూర్ అహ్మద్ 1 వికెట్ తీశారు.



# అట్లీ దర్శకత్వంలో బన్నీ సినిమా



అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఫ్యాన్స్‌కు స్పెషల్ సర్‌ప్రైజ్ వచ్చింది. స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బన్నీ సినిమా చేయనున్నట్లు అధికారికంగా వెల్లడైంది. సన్ పిక్చర్స్ నిర్మాణ సంస్థపై ఇది రానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఆయనకు విషెస్ చెప్పింది. మొత్తంగా అల్లు అర్జున్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. పుష్ప 2 ది రూల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అల్లు అర్జున్ ఎలాంటి సినిమా చేస్తున్నాడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు మేకర్స్ గుడ్ న్యూస్ చెప్పారు. తమిళ దర్శకుడు అట్లీతో తన తదుపరి ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాకు సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తుండగా.. అల్లు అర్జున్ 22వ సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి స్పెషల్ వీడియోను విడుదల చేశారు. పుష్ప' సినిమాతో నేషనల్ అవార్డు అందుకొని అల్లు అర్జున్ ట్రెండ్ సెట్ చేశారు. దీని రెండో భాగం భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో బన్నీ తర్వాత ప్రాజెక్ట్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. హిట్ దర్శకుడు అట్లీతో ఓ సినిమా చేయనున్నట్లు ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఇప్పుడిదే విషయాన్ని ఖరారు చేస్తూ సన్ పిక్చర్స్ పోస్ట్ పెట్టింది. ఈ ప్రాజెక్ట్ వివరాలు పంచుకుంటూ ఓ వీడియో విడుదల చేసింది. ఈ ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు వీడియోలో చూపించారు. అభిమానుల ఊహలకు అందని రీతిలో ఈ సినిమా ఉండనుందని తెలిపారు. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించ నున్నారు. దీని కోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థను సంప్రదించారు. హాలీవుడ్ తరహాలో విజువల్స్ ఉండనున్నట్లు తెలిపారు. వీఎఫ్ఎక్స్ నిపుణులు మాట్లాడుతూ.. ఇప్పటివరకూ ఇలాంటి స్క్రిప్ట్ ఇప్పటివరకూ చూడలే మొదట అల్లు అర్జున్ ,అట్లీ, నిర్మాత కళానిధి మారన్ కలిసి ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు చూపించిన మేకర్స్.. ప్రీ ప్రొడక్షన్ పనుల కోసం లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థను సంప్రదించినట్లు చూపించారు. ఇందులోనే అల్లు అర్జున్‌కు స్క్రీన్ టెస్ట్ చేసిన చేయగా.. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్ చూస్తుంటే.. గ్రాఫిక్స్ ప్రధాన పాత్ర పోషించబోతున్నట్లు తెలుస్తుంది.



## సుహానా ఖాన్‌కు తల్లి పాత్రలో దీపిక

బాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా చక్రం తిప్పుతోన్న దీపికా పదుకొణె తల్లి పాత్రలో దర్శనమివ్వబోతోంది. . 2007లో 'ఓం శాంతి ఓం' చిత్రంతో ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది మొదటి సినిమాతోనే తన అందం నటనతో హిందీ ప్రేక్షకులను కట్టిపడేసింది. తర్వాత వరుస అవకాశాలు అందుకుంటూ అనతి కాలంలోనే టాలెంట్ తో కోట్లల్లో అభిమానులను సంపాదించుకుంది. అంతేకాదు బాలీవుడ్‌లో అత్యధిక పారితోషికం అందుకుంటు-న్న హీరోయిన్ కూడా దీపికనే. తాజాగా మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్న దీపిక చివరగా తెలుగులో 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో నటించి దక్షిణాది ఆడియెన్స్‌ను కూడా ఫిదా చేసింది. అయితే ఇలాంటి స్టార్ హీరోయిన్ తాజా సమాచారం ప్రకారం తల్లి పాత్రలో నటించబోతుందట.. బాలీవుడ్ హిట్ జోడీల్లో షారుక్ ఖాన్, దీపికా పదుకొణెల జంట ముందు వరుసలో ఉంటు-ంది. వీరిద్దరి కాంబినేషన్ వచ్చిన 'ఓం శాంతి ఓం', 'చెన్నై ఎక్స్ ప్రెస్','పఠాన్' లాంటి ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలు ఎంతో అలరించగా. ఇప్పుడు ఈ జోడీ మరోసారి తెరపైకి రానుందట. షారుక్ ఆయన కుమార్తె సుహానా ఖాన్ ప్రధాన పాత్రల్లో 'కింగ్' అనే మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో దీపిక ఓ ప్రత్యేక పాత్రలో నటించబోతున్నట్టు సమాచారం. అది కూడా సుహానాకు తల్లిగా దీపికను ఎంపిక చేసిందట చిత్రబృందం. ప్రతీకార నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నటించడానికి దీపికా కూడా చాలా ఉత్సాహంగా ఉందట. ప్రస్తుతం ఈ విషయంపై ఆమెతో చర్చలు చేస్తోందట చిత్రబృందం. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

## 'గుడ్ బ్యాడ్ అగ్లీ' నుంచి అద్భుతమైన ట్రైలర్ విడుదల



ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ కోలీవుడ్ ఐకాన్ అజిత్ కుమార్ హీరోగా నిర్మించిన మల్టీ లాంగ్వేజ్ ప్రాజెక్ట్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధంగా ఉంది. టి- సిరీస్ గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. హీరో అజిత్‌ను డిఫరెంట్ అవతార్స్‌లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో చూపించిన ట్రైలర్ అదిరిపోయింది. తన కొడుకును కాపాడుకోవడానికి వయొలెంట్‌గా కనిపించే అజిత్ క్యారెక్టరైజేషన్ చాలా ఆసక్తిని పెంచింది. భయాన్నే భయపెడతాడనే డైలాగ్ హీరో క్యారెక్టర్ ఎంత పవర్‌ఫుల్‌గా వుండబోతోంది సూచిస్తోంది. ట్రైలర్‌లో అద్భుతమైన విజువల్స్, పవర్‌ఫుల్ డైలాగ్స్, యాక్షన్ అజిత్ అభిమానులను కట్టిపడేశాయి. ట్రైలర్‌లో త్రిష కృష్ణన్, అర్జున్ దాస్, ప్రభు, ప్రసన్న, సునీల్ కీలక పాత్రల్లో కనిపించారు.

## గర్ల్‌ఫ్రెండ్ అంటూ ఎవరూ లేరు

### శ్రీలీలతో అఫైర్‌పై ఆర్యన్ కార్తీక్ పరోక్ష సంకేతం

ప్రేమించుకోవడం విడిపోవడం, డేటింగ్ చేయడం, అన్ని కుదిరితే పెళ్ళి చేసుకోవడం సినీ ఇండస్ట్రీలో కామన్. ఇక, హీరో, హీరోయిన్‌లు కలిసి ఓ రెండు సార్లు బయట కనిపించారు అంటే చాలు.. పుకార్లు స్టార్ట్ అవుతాయి.. వాళ్లు ఏ పని మీద మీట్ అయ్యారు అనేది పక్కన పెడితే.. ఇష్టం వచ్చినట్లు ఊహించు కుంటారు. వీటిపై కొందరు రియాక్ట్ అవుతారు మరి కొందరు అస్సలు పట్టించుకోరు. కాగా, ప్రస్తుతం బాలీవుడ్‌లో గత కొన్ని రోజులుగా హీరో కార్తిక్, నటి శ్రీ లీలతో ప్రేమలో ఉన్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే, అనురాగ్ బసు దర్శకత్వంలో కార్తిక్ ఆర్యన్ సినిమాలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ షూటింగ్ సమయంలో కార్తిక్- శ్రీ లీల మధ్య మంచి పరిచయం ఏర్పడింది.. ప్రస్తుతం వీరిద్దరూ డేటింగ్ లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. దీనిపై వీరిద్దరూ ఎక్కడా కూడా స్పందించలేదు. తాజాగా ఓ హిందీ ఛానల్ తో ముచ్చటించి కార్తిక్ ' ఇండస్ట్రీలో నేను ఒక్కడినేనా.. ఇంకా చాలా మంది ఉన్నారు.. వారి గురించి ఎవరూ ఇలాంటివి రాయరు.. నా గురించి మాత్రమే అందరూ పిచ్చి వార్తలు రాస్తుంటారు అని మండిపడ్డారు. ఇక, ఇక్కడ నన్ను సపోర్ట్ చేయడానికి ఎవరూ లేరు అని కార్తిక్ ఆర్యన్ అన్నాడు. బాగా వినండి అందరికీ చెబుతున్నా.. ఇండస్ట్రీలో నాకు సినీ బ్యాగ్రౌండ్ లేదు, సోదరులు, స్నేహితులు, గర్ల్ ఫ్రెండ్ ఎవరు లేరని తేల్చి చెప్పాడు. వీటిని నిరూపించుకోవాల్సిన అవసరం నాకు లేదు.. ఎందుకంటే ఇలాంటి అబద్ధపు పుకార్లు పుట్టించే వారు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు అంటూ పరోక్షంగా శ్రీ లీలతో డేటింగ్ మ్యాటర్ కి పుల్‌స్టాప్ పెట్టాడు కార్తిక్ ఆర్యన్.



## అఖిల్ కొత్త మూవీ..
## లెనిన్ గ్లింప్స్ అదుర్స్..



టాలీవుడ్ యంగ్ హీరో అఖిల్ కెరీర్ లో మంచి హిట్ కొట్టాలని ఎప్పటి నుంచో వెయిట్ చేస్తున్న విషయం తెలిసిందే. గత చిత్రం ఏజెంట్ మూవీ భారీ అంచనాల మధ్య రిలీజ్ అయినా.. అనుకున్న స్థాయిలో అఖిల్ మెప్పించలేకపోయారు. దీంతో తన అప్ కమింగ్ మూవీస్ పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. కథల విషయంలో శ్రద్ధ తీసుకుంటున్నారట.ఇప్పుడు రెండేళ్ల తర్వాత గుడ్ న్యూస్ చెప్పారు అఖిల్. తన కొత్త మూవీని అనౌన్స్ చేశారు. బర్త్ డే సందర్భంగా ఆ సినిమా గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. వినరో భాగ్యము విష్ణు కథతో ఇప్పటికే మూవీ లవర్స్ ను మెప్పించిన మురళీ కిషోర్ అబ్బూరు.. అఖిల్ కొత్త మూవీని తెరకెక్కిస్తున్నారు. ఎప్పటి నుంచో టాక్ వస్తున్నట్లు లెనిన్ అనే టైటిల్ నే ఫిక్స్ చేశారు. అన్నపూర్ణ స్టూడియోస్ తో పాటు సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్న లెనిన్ లో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్నారు. రాయలసీమ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతున్న లెనిన్ మూవీ గ్లింప్స్.. ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అందరినీ ఆకట్టుకుని దూసుకుపోతోంది. స్టన్నింగ్ విజువల్స్ తో గ్లింప్స్ స్టార్ట్ అవ్వగా.. రథం ఎంట్రీ ఇచ్చింది. అప్పుడే మాస్ లుక్ లో అఖిల్ చేతిలో ఆయుధంతో నడుస్తూ కనిపించారు. గతాన్ని తరమటానికి పోతా.. మా నాయిన నాకో మాట సెప్పినాడు. పుట్టేటప్పుడు ఊపిరి ఉంటాదిరా పేరు ఉండదు. అట్నే పోయేటప్పుడు ఊపిరి ఉండదు పేరు మాత్రమే ఉంటాది. ఈ పేరు ఎట్లా నిలబడాలి అంటే అంటూ ఓ రేంజ్ లో సాగింది గ్లింప్స్. ఆ తర్వాత అఖిల్, శ్రీలీలను రివీల్ చేశారు మేకర్స్. మాస్ లుక్ లో హీరో ఉండగా.. ఆయనను చేతిని పట్టుకుని హీరోయిన్ నిలబడి ఉన్నారు. అనంతరం హ్యాపీ బర్త్ డే అంటూ విషెస్ చెప్పారు మేకర్స్. ప్రేమ కంటే హింసాత్మకమైనది యుద్ధం కాదని అంటూ క్యాప్షన్ ఇచ్చారు. అయితే గ్లింప్స్ బట్టి.. మూవీ రూరల్ లవ్ డ్రామాగా క్లియర్ గా తెలుస్తోంది. అయితే లెనిన్ మూవీకి గాను అఖిల్ ఫుల్ గా మేకోవర్ చేసుకున్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. మాస్ లుక్ ఆయనకు బాగా సెట్ అయినట్లు కనిపిస్తోంది. శ్రీలీల కూడా క్యూట్ గా కనిపిస్తున్నారు. తమన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుండగా.. ప్రొడక్షన్ వాల్యూస్ రిచ్ గా ఉన్నాయి. మొత్తానికి రెండేళ్ల తర్వాత మూవీ అనౌన్స్మెంట్ రాగా.. గ్లింప్స్ అదిరిపోయిందని అందరూ చెబుతున్నారు.



## బిజీగా ఉంటేనే ప్రశాంతంగా ఉంటా

తెలుగు ప్రేక్షకులకు రకుల్ ప్రీత్ సింగ్ గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. దాదాపు తెలుగు అగ్ర హీరోలందరితోనూ నటించిన రకుల్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. కానీ ఈ మధ్య రకుల్ పెద్దగా ఫామ్ లో లేకుండా పోయింది. రకుల్ నటించిన ఇండియన్2, మేరే హస్బెండ్ కీ బీవీ సినిమాలు అంచనాలను అందుకోలేకపోయాయి. ప్రస్తుతం అజయ్ దేవగణ్, మాధవన్ లీడ్ రోల్స్ లో వస్తోన్న దే దే ప్యార్ దే2 లో నటిస్తోన్న రకుల్, నితీష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న రామాయణంలో కూడా నటించనుందని వార్తలొస్తున్నాయి. భాషతో సంబంధం లేకుండా తనకు నచ్చిన పాత్రలన్నీ చేసుకుంటూ వెళ్తున్న రకుల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను షేర్ చేసుకుంది.ఎవరైనా సరే తమ కెరీర్లో ఉన్న ఫ్లాపుల గురించి మాట్లాడటానికి పెద్దగా ఇంట్రెస్ట్ చూపించరు. కానీ రకుల్ మాత్రం ఎలాంటి మొహమాటం లేకుండా ఫ్లాపుల గురించి మాట్లాడుతుంది. హిట్టూ ఫ్లాపుతో పాటూ బాక్సాఫీస్ వద్ద సక్సెస్సే కీలకమైన ఈ రోజుల్లో రకుల్ నిజాయితీగా ఫ్లాపుల గురించి మాట్లాడటం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఇండస్ట్రీలో హిట్టూ, ఫ్లాపులు చాలా కామన్ అని చెప్తున్న రకుల్, జీవితంలో మార్పులు చాలా సహజమని ఎన్ని కష్టాలొచ్చినా డబుల్ ఎనర్జీతో వాటిని ఎదుర్కొని ముందుకు సాగాలని, అలా చేయాలంటే ముందుగా మనమీద మనకు నమ్మకముండాలని అప్పుడే ఏదైనా సాధ్యమవుతుందని రకుల్ అభిప్రాయపడింది. . తన గురించి చెప్తూ, పనిలో ఎంత బిజీగా ఉంటే అంత ప్రశాంతంగా ఉంటానని చెప్తోన్న రకుల్, షూటింగ్ లేకుండా ఖాళీగా ఉంటే ఎంతో ఒత్తిడికి గురవుతుంటానని తెలిపింది. వరుస షూటింగ్స్ లో తన షెడ్యూల్ నిండిపోయి ఉంటే తనకెంతో ఆనందంగా, ప్రశాంతంగా ఉంటుందని చెప్తోన్న రకుల్ ప్రతీ రోజూ కెమెరా ముందుకు ఎదుర్కోవడం తన లైఫ్ లో రొటీన్ గా మారిపోయిందని, ఈ లైఫ్ స్టైలే తనను మంచి పొజిషన్ కు తీసుకెళ్లిందని, ఇది ఇలానే కంటిన్యూ అవాలని కోరుకుంటున్నట్టు రకుల్ తెలిపింది.